Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Site For Sale
4000 Sq. Yards
Site with mango tope in Madhurawada I.T.SEZ is for sale. East side 80 feet Road & West side 40 feet Road.
Cell : 8247526179

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 100 విశాఖపట్నం, 25 జనవరి 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ముఖ్యమంత్రి పర్యటనలకు విస్తృత ఏర్పాట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ ఎన్నికలకు సంబంధించిన ప్రచారాన్ని ఉత్తరాంధ్ర నుంచి ప్రారంభించనున్నారు. ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలకు సంబంధించి భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం మండలం సంగివలస వలస గ్రామం వద్ద నిర్వహించనున్న అతిపెద్ద భారీ బహిరంగ సభ నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. దీనికి సంబంధించిన వైసీపీ ఉత్తరాంధ్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలసీల రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, రఘురాం, రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కలిసి బుధవారం సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. సుమారు రెండు లక్షల మందికి పైగా ప్రజలు ఈ సభకు హాజరవుతారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు.

సభాస్థలిని పరిశీలించిన అనంతరం (మిగతా 2లో)

## రాహుల్ గాంధీ ప్రధానిని చేస్తే ప్రత్యేక హోదాకు తొలి సంతకం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కలలు కన్న ప్రజా పరిపాలన రావాలంటే రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల అన్నారు. బుధవారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న పెంటకోట కన్వెన్షన్ హాల్లో జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని (మిగతా 2లో)

## పదేళ్లకు ఒక్కసారి ఆధార్ అప్డేట్ చేసుకోవాలి




ప్రస్తుతం ఏ పనికి అయినా ఆధార్ తప్పనిసరిగా మారిపోయింది. అయితే చాలా మంది ఆధార్ ఎప్పుడో పదేళ్ల క్రితం తీసుకుని ఉంటారు. అయితే వారు ఇప్పుడు ఆధార్ అప్డేట్ చేసుకోవాలా లేదా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆధార్ తీసుకుని పదేళ్లు దాటితే ఆధార్ అప్డేట్ చేసుకోవడమే మంచిదని యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా చెబుతోంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్డేట్ చేసుకోవాలి.

ఆధార్ వెబ్ సైట్ కు వెళ్లాలి. ఉడాయ్ లో ఆధార్ నంబర్ తో లాగిన్ కావాలి. ఆ తర్వాత లేటెస్ట్ గుర్తింపు కార్డు, చిరునామా నమోదు చేసి ఎంటర్ చేయాలి. గుర్తింపు కార్డు ఫొటో ఉన్న గుర్తింపు కార్డునే వాడాల్సి ఉంటుంది. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ గుర్తింపు కార్డు ఉపయోగించవచ్చు. వీటిని అడ్రస్, ఐడెంటికి వాడుకోవచ్చు. విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను అడ్రస్ ధ్రువీకరణ పత్రంగా ఉపయోగించవచ్చు.ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన స్కాన్డ్ కాపీలను 'మై ఆధార్' వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలి.

ఆధార్ తీసుకుని పదేళ్లు.. మధ్యలో అడ్రస్ లేదా ఫోన్ నంబర్ లేదా ఫొటో లేదా మెయిల్ ఐడీ, స్పెల్లింగ్ కరెక్షన్ చేసుకున్నవారు అప్డేట్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు మీరు ఆధార్ తీసుకున్న ఐదేళ్ల తర్వాత అప్డేట్ చేసుకున్నట్లయితే.. ఇప్పుడు మళ్లీ అప్డేట్ అవసరం లేదు. పదేళ్లలో ఎలాంటి అప్డేట్ చేయని వారు మాత్రమే ప్రస్తుతం ఆధార్ అప్డేట్ చేసుకుంటే మంచిది.

పదేళ్ల నుంచి ఎలాంటి మార్పు లేదు. అదే అడ్రస్, అదే ఫోన్ నంబర్, అదే మెయిల్ ఐడీ ఏం మారకుండా ఉంటే.. కనీసం ఫొటోనైనా అప్డేట్ చేసుకుంటే మంచిదని చెబుతున్నారు. ప్రస్తుతం ఆన్ లైన్ లో అడ్రస్, జెండర్ మార్పు చేసుకోవచ్చు. మిగతా (మిగతా 2లో)

## అనర్హత వేటుకు రంగం సిద్ధం - .!



ఏపీలో ఎన్నికల వేళ రాజకీయం ఆసక్తి కర మలుపులు తిరుగుతోంది. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలతో పాటుగా ఇప్పుడు రాజ్యసభ పోరు పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. టీడీపీ ఎమ్మెల్యే గంటా రాజీనామా స్పీకర్ ఆమోదించారు. ఇదే సమయంలో టీడీపీ, వైసీపీ నుంచి పార్టీలు ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేసారు. వారి పైన చర్యలు ఖాయంగా కనిపిస్తోంది. దీంతో, వైసీపీ నుంచి టీడీపీలో చేరిన నలుగురితో పాటుగా ఎవరి పైన అర్హత వేస్తారనేది చర్చగా మారుతోంది.

ఉత్కంఠ పోరు : ఏపీలోఅసెంబ్లీ ఎన్నికల వేళ రాజ్యసభ పోరు రాజకీయంగా ఉత్కంఠను పెంచుతోంది. ఏపీ నుంచి ఖాళీ కానున్న మూడు సీట్లకు వచ్చే నెలలో షెడ్యూల్ విడుదల కానుంది, అసెంబ్లీ ఎన్నికల కంటే ముందుగానే రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. సంఖ్య పరంగా ప్రస్తుతం ఖాళీ అయ్యే మూడు స్థానాలు వైసీపీకి దక్కాల్సి ఉంది. అయితే, వైసీపీలో ఎన్నికల్లో సీట్ల నిరాకరణ..కొత్త వారికి అవకాశం తో సీట్లు దక్కని ఎమ్మెల్యే లను తమ వైపు తిప్పుకొనేందుకు టీడీపీ ప్రయత్నిస్తోందని వైసీపీ గుర్తించింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నలుగురు వైసీపీ ఎమ్మెల్యేలు టీడీపీకి అనుకూలంగా ఓటు వేయటంతో టీడీపీ అభ్యర్ది విజయం సాధించారు. దీంతో, ఈ సారి అలాంటి అవకాశం ఇవ్వకూడదని వైసీపీ డిసైడ్ అయింది.

వ్యూహ ప్రతి వ్యూహాలు : టీడీపీకి ప్రస్తుతం 23 మంది సభ్యుల బలం సాంకేతికంగా ఉంది. కానీ, అందులో నలుగురు వైసీపీ వైపు మళ్లారు. గంటా రాజీనామా ఆమోదించారు. ఇదే సమయంలో వైసీపీ నుంచి నలుగురు టీడీపీకి దగ్గరయ్యారు. వారి పైన అనర్హత వేటు దిశగా చర్యలు మొదలయ్యాయి. వైసీపీ ఫిర్యాదు ఆధారంగా ఆ నలుగురికి స్పీకర్ నోటీసులు (మిగతా 2లో)

## ఫిబ్రవరి మొదటి వారంలో 1056 మంది లబ్ధిదారులకు గృహాల అందజేత



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఏ.పి.టిడ్కోచైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అధికారిక పర్యటనలో భాగంగా ఫిబ్రవరి 2024 నాటికి ఒక లక్షా యాభై వేలు టిడ్కో గృహాలను లబ్ధిదారులు కు అందించాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలనే దిశగా సాలూరులో నిర్మాణములో ఉన్న 1248 ఏ.పి.టిడ్కో గృహ సముదాయాలలో జరుగుతున్న నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు మునిసిపల్ కమిషనర్ గార్లతో కలిసి పరిశీలించడం జరిగింది.ముందుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ మంత్రి వర్యులు రాజన్న దొర కి సాలూరు లో జరుగుతున్న టిడ్కో గృహాల పురోగతిని వివరిస్తూ ఫిబ్రవరి మొదటి వారం లో మంత్రి వర్యుల చేతుల మీదుగా గృహాలను లబ్ధిదారులు కు అందజేస్తామని తెలపడమైనది. విజయనగరం కార్పొరేషన్ లో 2144 లిసాలూరులో గుమడాం వద్ద నిర్మాణం జరుగుతున్నటువంటి 1248 టిడ్కో ఇళ్లకు సంబంధించి (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతిని సంభందిత ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ (వి.ఎన్.సి అండ్ శింఘన్) సిబ్బందితో కలిసి పర్యటించి తదుపరి వారితో సంయుక్తంగా (మిగతా 2లో)

## అభివృద్ధి పనులకు స్థాయీ సంఘం ఆమోదం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘంలో 33 అజెండాలతోపాటు 20 టేబుల్ అజెండాలు తో కలిపి మొత్తం 53 అంశాలు పొందుపరిచారని వీటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించి ఆమోదించారని తెలిపారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి లీజులు క్రమబద్ధీకరణ, పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి పలు ప్రాంతాలలో భవన నిర్మాణ వ్యర్థాలు తొలగింపుకు రూ. 9.96 లక్షలు, ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి పలు వార్డులలో తాత్కాలిక పద్ధతిపై అదనపు పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసేందుకు రూ 36.52 లక్షలు, స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా 51, 41 వార్డులలో 24 కమ్యూనిటీ మరుగుదొడ్ల ఆధునీకరణకు సుమారు రూ. 33.83 లక్షలు, కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు వ్యర్థాల తరలింపుకు రూ.9.09 లక్షలు, పారిశుద్ధ్య కార్మికులు కు యూనిఫామ్ ఇచ్చేందుకు రూ.65.98 లక్షలు, అలాగే ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రూ.11.35 కోట్ల తో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందన్నారు.

ఈ సమావేశంలో



## రూ.13లక్షలతో గ్రావెల్ రోడ్డును ప్రారంభించిన ఎంపీ సత్యవతి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండల పరిధిలోని మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామంలో రూ.13లక్షలతో రావి హరినాధ్ పొలం నుంచి కాళ్ళ శేషలక్ష్మీ పొలం వరకు ఎంపీ నిధులతో నూతనంగా వేసిన గ్రావెల్ రోడ్డును బుధవారం అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి విష్ణుమూర్తి,మాజీ డిసిసిబి చైర్మన్ యువి సుకుమార్ వర్మ,జెడ్పిటిసీ సేనాపతి సంధ్యారాణి రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ భీశెట్టి సత్యవతి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజల సౌకర్యార్ధం కోసం ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించిందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొర,మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్,సర్పంచ్ భజంత్రీల లక్ష్మి,వైస్ ప్రెసిడెంట్ కర్రి సింహచలం,గ్రామ వైసీపీ అధ్యక్షులు కరణం రవి,వైసీపీ సీనియర్ నాయకులు మజ్జి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సేవా సంఘాల సభ్యుల ఆర్ధిక చేయూతకై మెప్మా బజార్లు

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తులను బుధవారం నాడు ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు,పి.డి.సరోజినిలు ,మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్ళా రమా కుమారిలు ప్రారంభించి సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను సందర్శించారు.కృతిమంగా తయారు చేసిన అరటిపండ్ల గెల అందరిని ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెప్మా ద్వారా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేస్తుందని,ఇక్కడ అందుబాటులో ఉంచిన వివిధ ఉత్పత్తులు ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘ మహిళలు పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెప్మా ద్వారా తమకు సామజిక, ఆర్ధిక, సాంకేతిక చేయూత అందించడంతో పాటు మెప్మా బజార్లు ఏర్పాటు చేయడం ద్వారా తాము చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తూ తమ ఆర్ధిక ఎదుగుదలకు దోహదపడుతున్నారన్నారు. కోలాటాలు, భజనలు, రంగవల్లులు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు,ఎంపీపీ బోదెపు గోవింద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొర,మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్తా, నాగేశ్వరరావు, ఐ బి వరలక్ష్మి, సి ఎమ్ ఎమ్ పద్మావతి,సి ఓ ఉమ,సీఎల్ ఆర్ పి సత్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ క్రీడా మైదానంలో ఆడదాం ఆంధ్ర పోటీలు



**విజయనగరం:** నియోజకవర్గ స్థాయి ఆడదాం ఆంధ్ర పోటీలను నగర మేయర్ విజయలక్ష్మి, మండల పరిషత్ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు ప్రారంభించారు. ఈరోజు రాజీవ్ క్రీడా మైదానంలో ఐదు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు. క్రికెట్, బ్యాట్మెంటన్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో వంటి క్రీడా పోటీలను నిర్వహించారు. అయా క్రీడాంశాల పోటీల ప్రారంభానికి ముందు టాస్ వేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, మండల పరిషత్ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తిని పెంపొందించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడదాం ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. కిందిస్థాయి నుండి క్రీడారులకు ప్రోత్సాహం అందించే దిశగా గ్రామ, వార్డు, నియోజకవర్గం స్థాయి నుండి జిల్లా స్థాయి పోటీలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈరోజు 28 జట్లు క్రీడాంశాలలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయం గుర్తు చేశారు. అలాగే క్రీడా ప్రోత్సాహానికి కూడా జగన్ మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి క్రీడా ప్రతిభ కనబరిచిన వారికి మంచి తర్ఫీది ఇచ్చే విధంగా ఆడదాం ఆంధ్ర కార్యక్రమం దోహదపడగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, పట్టణ, మండల స్థాయి నాయకులు, కోచ్ లు పాల్గొన్నారు.

మేయర్ విజయలక్ష్మి, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు,హౌసింగ్ కమిటీ సభ్యులు ఎస్వీపీ రాజేష్, తవిటి రాజు, మారోజు శ్రీనివాసరావు, గాదం మురళి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఉచితంగా లేదా నామమాత్రపు ధరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జీవో 535లోని 60: 40 నిష్పత్తి బట్టి ధర నిర్ణయాన్ని సవరించి ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఉచితంగా లేదా నామ మాత్రపు ధరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ కు పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని అందజేశారు. విశాఖ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తొలి ప్రాధాన్యత నిచ్చిన తర్వాతే స్టేట్ హెడ్ క్వార్టర్ లో పనిచేస్తున్న వారిని పరిశీలించాలని కోరారు.

ఈ ఏడాది(2023)లో ప్రెస్ అక్రిడేషన్ లేనప్పటికీ గతంలో కలిగి ఉంటే వారికి స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

కరోనాతోనూ, ఆ తర్వాత మరణించిన జర్నలిస్టుల తరపున వారి కుటుంబాలకు స్థలాలు కేటాయించాలని పేర్కొన్నారు .విశాఖ ఉమ్మడి జిల్లాలో స్థానికులై గతసారి విశాఖలో ప్రెస్ అక్రిడేషన్ కలిగి సర్దుబాటులో భాగంగా 2023లో పాడేరు, అనకాపల్లి జిల్లాలలో ప్రెస్ అక్రిడేషన్ కలిగి ఉంటే వారికీ విశాఖ జిల్లాలో స్థలాలు కేటాయించాలన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ,ఇళ్ల స్థలాల కేటాయింపుకు ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. విశాఖ జిల్లా వారికి తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో,లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(ఎల్ఎన్ ఏ)అధ్యక్షుడు పి.సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె. చంద్ర మోహన్ , ఎల్ ఎన్ ఏ కోశాధికారి ఆర్. అబ్బాస్, ప్రతినిధులు బందరు శివప్రసాద్, బి. ఏ .నాయుడు, ఏపీజేయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు వి.శ్రీధర్, ఎం శ్రీహరి, ఎస్. మోహన కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవోకి వినతి పత్రాన్ని అందజేశారు.

# నగరంలో నేడు జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

విజయనగరం: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత తెలిపారు. అయోధ్య మైదానం, గురజాడ కళాభారతిలో ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలు ఉదయం 9.30 గంటల నుంచి నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. అయోధ్య మైదానం నుంచి పాఠశాల విద్యార్థులతో మానవహారం, నేను ఓటు వేస్తాను అనే ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శన, ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన శకటం ఆవిష్కరణ వుంటాయన్నారు. అయోధ్య మైదానం నుంచి గురజాడ కళాభారతి వరకు పులివేషాలు, బుట్టబొమ్మలు, కర్రసాము, తప్పెటగుళ్ల వంటి సాంస్కృతిక బృందాలతో ఒక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఉదయం 10.30 గంటల నుంచి గురజాడ కళాభారతిలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి అవార్డులు, ప్రశంసాపత్రాల బహూకరణ, అతిథుల సందేశాలు వుంటాయన్నారు. ఓటర్ల అవగాహన కార్యక్రమంలో భాగంగా కోట చుట్టూ మహిళలతో మానవహారం కూడా ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. నగర ప్రజలందరినీ యీ కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు. జిల్లా జడ్జి



బి.సాయికళ్యాణ చక్రవర్తి యీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్టు తెలిపారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ముఖ్యమంత్రి పర్యటనలకు విస్తృత ఏర్పాట్లు

సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ 27వ తేదీన జరిగే ఈ సభ ఎన్నికల సభగా ప్రకటిస్తున్నామని, ఇక్కడి నుంచి ఎన్నికల శంఖారావం పూరిస్తామని తెలిపారు. ఉత్తరాంధ్రలోని 34 నియోజకవర్గాల నుంచి రెండు లక్షల మందికి పైగా ప్రజలు, పార్టీ క్యాడర్ హాజరవుతారని చెప్పారు. ఈ సభ ద్వారా గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు వివరిస్తారని చెప్పారు. అలాగే ఉత్తరాంధ్ర పార్టీ క్యాడర్ మీటింగ్ కూడా జరుగుతుందని సుబ్బారెడ్డి తెలియజేశారు. 27వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఉన్నారే ఐదు గంటల వరకు సభ జరుగుతుందని ఆయన చెప్పారు.

### పదేళ్లకు ఒక్కసారి ఆధార్ అప్డేట్ చేసుకోవాలి

అప్డేట్ల కోసం ఆధార్ సెంటర్ కు వెళ్లాల్సి ఉంటుంది. ఉడాయ్ తాజాగా ఫోన్ నంబర్ కూడా ఆన్ లైన్ అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించే అవకాశం ఉంది.

### అనర్హత వేటుకు రంగం సిద్ధం - ..!

జారీ చేసారు. ఇదే సమయంలో టీడీపీ నుంచి వచ్చిన నలుగురికి టీడీపీ ఫిర్యాదు ఆధారంగా నోటీసులు ఇచ్చారు. జనసేన కూడా తమ పార్టీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యేపై ఇలాంటి ఫిర్యాదే చేసింది. వీరిపై అనర్హత వేటు వేయాలని ఆయా పార్టీలు కోరాయి. దీంత, స్పీకర్ వద్ద తొమ్మది మంది సభ్యుల పైన చర్యలు తీసుకోవటానికి వీలుగా కసరత్తు చేస్తున్నట్లు కనిపిస్తోంది. కేవలం వైసీపీ నుంచి టీడీపీలోకి వెళ్లిన వారి పైనే వేటు వేస్తే ఎన్నికల వేళ ప్రతిపక్షాలకు విమర్శలకు అవకాశం ఉంటుందనే చర్చ రావటంతో, టీడీపీ నుంచి వైసీపీ నుంచి వచ్చిన వారి పైన వేటు వేస్తారానే వాదన వినిపిస్తోంది.

**వేటు తప్పదా :** దీని ద్వారా నిష్పక్షపాతగా వ్యవహరించిందనే అభిప్రాయం ఏర్పడుతుందని భావిస్తున్నారు. ఇప్పుడు సీట్లు నిరాకరించిన వారు తమకు అనుకూలంగా ఓటు వేస్తారని టీడీపీ భావిస్తోంది. వారి విషయంలోనూ వైసీపీ ఆచూ తూచి వ్యవహరిస్తోంది. ఇప్పుడున్న లెక్కల ప్రకారం పది మంది వేటు పడితే సభలో సభ్యుల సంఖ్య 165కి చేరుతుంది. అప్పుడు ముగ్గురు రాజ్యసభ సభ్యులను గెలిపించుకోవటానికి ఒక్కో సభ్యుడికి 55 మంది మద్దతు అవసరం అవుతుంది. ఈ సారి టీడీపీకి ఒక్క సీటు లేకుండా..మూడు సీట్లు గెలుచుకోవటం ద్వారా రాజ్యసభలో టీడీపీకి ప్రాతినిధ్యం లేకుండా చేయాలనేది వైసీపీ లక్ష్యం. దీనికి అనుగుణంగా ఇప్పుడు వైసీపీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. దీంతో..అసెంబ్లీ ఎన్నికల ముందే ఏపీలో జగన్ వర్సస్ చంద్రబాబు రాజ్యసభ రాజకీయం ఆసక్తిగా మారుతోంది.

### ఫిబ్రవరి మొదటి వారంలో 1056 మంది లబ్ధిదారులకు గృహాల అందజేత

చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ జనవరి చివరి నాటికి అన్ని సదుపాయాలతో ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఫిబ్రవరి మొదటి వారం లో అందజేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు ఏజేన్సీ సిబ్బందికి తెలియజేయటం జరిగింది.ఇప్పటికే రాష్టంలో తొంబై వేల గృహాలు అందించడం జరిగింది తదుపరి ఈ జనవరి మరియు రాబోయే ఫిబ్రవరి 2024 నాటికి ప్రభుత్వం నిర్దేశించిన ఒక లక్షా యాభై వేల ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమములో భాగముగా చేయవలసిన హౌసింగ్ మురుగు నీటి శుద్ధి (ఎస్ టి పి ) ఇన్ఫ్రాస్ట్రక్చర్ ( రోడ్లు మంచినీటి డ్రైనేజీ ఎలక్ట్రికల్ ) అన్ని పనులు పూర్తి చేసి అన్ని సదుపాయాలతో ఇళ్లను లబ్ధిదారులుకు అందించాలని అధికారులుకు ఆదేశించడమైనది. తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ నరసింహమూర్తి మునిసిపల్ కమిషనర్ హనుమంతు శంకర్ రావు ,ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి.జ్యోతి , డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్స్, సి.ఎల్.టి.సి కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారి సిబ్బంది పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు స్థాయీ సంఘం ఆమోదం

స్థాయి సంఘం సభ్యులతో పాటు కార్యదర్శి నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రావు, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్లు శాంతిరాజు, మత్స్యరాజు, సంతోషి కుమారి, రమణమూర్తి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

### రాహుల్ గాంధీ ప్రధానిని చేస్తే ప్రత్యేక హోదాకు తొలి సంతకం

ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ,గడిచిన 10 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ ను అట్టడుగు స్థానంలో నిలిపిన ఘనత టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు,2004 నుంచీ 2014 కాంగ్రెస్ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, పేదల పక్షాన నిలుస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం వారి స్వార్థ ప్రయోజనాల కోసం బిజెపి తో కుమ్మక్కై, తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఒక్క ఎమ్మెల్యే గాని ఎంపీ గాని సీటు లేని బిజెపి ప్రభుత్వం చక్రం తిప్పుతుందంటే అందుకు కారణం ఈ రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేయడమేనని విమర్శించారు. రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ చేస్తామని అధికారం రాకమునుపు పదేపదే ప్రకటనలు , నిరాహార దీక్షలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత స్పెషల్ స్టేటస్ మాటే మరిచారని అన్నారు. రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ వస్తే యువతకు ఉద్యోగాలు పరిశ్రమలు రైతులు వస్తాయని తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హొదా దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ప్రకటిస్తారని వెల్లడించారు అన్నారు. విద్యా వైద్యానికి పెద్దపీట వేసింది రాజశేఖర్ రెడ్డి మాత్రమే అన్నారు. రైతులకు రుణమాఫీ చేసి ఆదుకున్న మహోన్నత వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పాలనలో రైతు రాజుగా మెలిగాడని, వ్యవసాయం పండగలా జరిగిందని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేసి విద్యార్థులకు ఎంత మేలు చేశారన్నారు. రెండు నెలల్లో ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికులలా పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. రాహుల్ గాంధీనీ నీ ప్రధాని గా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. చాలా చోట్ల కమిటీలు లేనప్పటికీ ప్రతి కార్యకర్త ప్రతి గడప ఇల్లు తట్టి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి జెడి శీలం, గిడుగు రుద్రరాజు కొప్పుల రాజు ,తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పంచాంగం

గురువారం 25-01-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం , హేమంత ఋతువు
పుష్య మాసం

| | |
|---|---|
| తిథి | : శు. పూర్ణిమ రా. 09.43 |
| నక్షత్రం | : పునర్వసు ఉ. 08.07 |
| వర్జ్యం | : సా. 04.43 ల 06.25 |

## మహిళల ఆర్ధికాభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మహిళల ఆర్ధికాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) పేర్కొన్నారు.బుధవారం నాడు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీపీ బోదెపు గోవింద్ అధ్యక్షత వహించారు.మహిళా సంఘ సభ్యులతో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు,మెప్మా పిడి ఎన్. సరోజని,మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్ళా రమాకుమారిలు ప్రారంభించారు.అనంతరం 820 అర్బన్ ,581 గ్రామీణ స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన రూ.12,33,97,295ల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం సంతోషంగా ఉంటుందని భావించిన ముఖ్యమంత్రి మహిళల ఆర్థికాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. పొదుపు సంఘాల అక్కాచెల్లెళ్లకు వైయస్సార్ ఆసరా బాసటగా నిలిచిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైయస్ఆర్ సున్నా వడ్డీ, వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసరాతో పాటు మహిళల సంక్షేమానికి వైయస్సార్ పెన్షన్ కానుక, వైయస్సార్ బీమా, వైయస్సార్ చేదోడు, అమ్మ ఒడి, కాపు నేస్తం, నేతన్న నేస్తం, వైఎస్సార్ గోరుముద్ద తదితర పథకాల ద్వారా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోకి నేరుగా నగదును జమ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన మహిళా సంఘ సభ్యులు అందరూ లక్షాధికారుల నుంచి కోట్లాధికారులుగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్ళా రమాకుమారి, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మలు మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో విప్లవాత్మకమైన మార్పులు, సంస్కరణలతో మహిళలకు లబ్ధి చేకూరుస్తున్నారని కొనియాడారు.ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమన్నారు.ఎంపీపీ బోదెపు గోవింద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొరలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి అని సున్నా వడ్డీ, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత పథకాల ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఆర్ధిక లబ్ధిని కల్పించారన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 40 లక్షల ఇళ్ల నిర్మాణాలను నిర్మించి దేశంలోనే రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. అదే ఒరవడిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తూ 30 లక్షల ఇళ్ల స్థలాలను మహిళల పేరిటే రిజిస్ట్రేషన్ చేసి అందించడమే కాకుండా, ఆ స్థలాలలో గృహాలను కూడా నిర్మించేందుకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారన్నారు. అనంతరం మండలాధికారులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ కమీషనర్లు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు, మెప్మా పిడి ఎన్.సరోజని,సి.ఎమ్.ఎమ్. పద్మావతి,వైస్ చైర్మన్లు గుప్తా, నాగేశ్వరరావు, కౌన్సిలర్లు,గ్రామ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కర్ణాటకలోని ఆలయ పూజారులకు ప్రభుత్వం షాక్

కర్ణాటకలోని ఆలయ పూజారులకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో ఆలయంలో పూజలు చేసే అర్చకులు 10 ఏళ్లుగా తీసుకున్న వేతనాన్ని తిరిగి ఇవ్వాలని అర్చకులందరికీ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది.

కన్నడ పండితుడు, ప్రముఖ పూజారి హిరేమగళూరు కన్నన్ సహా పలువురికి నోటీసులు జారీ అయ్యాయి.

చిక్మగళూరు జిల్లా యంత్రాంగం పే ఫ్రీజ్ నోటీసును జారీ చేసింది. మీరు పూజలు చేస్తున్న ఆలయాల్లో ఆదాయం తగ్గింది. కానీ ప్రభుత్వం ద్వారా ఎక్కువ జీతం తీసుకున్నారు. కనుక గత 10 సంవత్సరాలుగా తీసుకున్న జీతాన్ని తిరిగి ప్రభుత్వానికి ఇవ్వాలంటూ సిద్దరామయ్య సర్కార్ డిమాండ్ చేసింది.

ముఖ్యంగా కన్నడలో రాముడికి పూజలు చేసే పూజారి హిరేమగలూరు కన్నన్ కు సిద్ధరామయ్య ప్రభుత్వం షాక్ ఇచ్చింది. గత ఏడాదిలోనే కన్నన్ జీతాన్ని ప్రభుత్వం నిలిపివేసింది. ఇప్పుడు ఇప్పటి వరకూ తీసుకున్న జీతాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాలని డిమాండ్ నోట్ పంపింది. నెలకు పూజారి హిరేమగలూరు కన్నన్ కు వేతనంగా రూ.4500 చెల్లిస్తూ ఉండేవారు ఇలా 10 ఏళ్లకు గాను 4,74,000లను చెల్లించారు. ఈ మొత్తాన్ని పండితులు, పూజారి హిరేమగళూరు కన్నన్ ప్రభుత్వానికి డబ్బు తిరిగి ఇవ్వాలని జిల్లా యంత్రాంగం నోటీసు జారీ చేసింది.

కన్నడ పండితుడిగా, కన్నడ పూజారిగా పేరుగాంచిన హిరేమగళూరు కన్నన్ గత 50 ఏళ్లుగా చిక్కమగళూరు శివార్లలోని కల్యాణ కోదండ రామ మందిరానికి ప్రధాన అర్చకుడిగా సేవలందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 ఏళ్ల క్రితం వరకూ నెలకు 7500 రూపాయలు. చెల్లిస్తూ ఉండేది. అయితే ప్రస్తుతం ఆలయ ఆదాయం తక్కువగా ఉండడంతో గత పదేళ్లుగా నెలకు రూ. 4500 జీతం చెల్లిస్తున్నారు. ఆ ఆలయం ఆదాయం గణనీయంగా పడిపోవడంతో గత పదేళ్లుగా చెల్లించిన జీతాన్ని తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలని కన్నన్ కోరారు.

# విశాఖ సమాచారమ్

గురువారం 25-01-2024


## వైపరీత్యాలు

లోకంలో చాలా ఘాతుకాలు జరుగుతుంటాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తుంటాయి. ఇవన్నీ భగవంతుడు చేస్తున్నవేనా? వీటన్నింటికీ కారణం ఎవరు? చాలామంది భగవంతుడు నిర్దయుడు, ఇన్ని జరుగుతుంటే చూస్తూ ఉంటున్నాడు, జరగకుండా ఆపవచ్చు కదా అంటుంటారు. ఇదెలా సాధ్యం?

కారు నడుపుతుంటే ప్రమాదం జరుగుతుంది. కారు నడిపేవాడు కారణమా, కారులో ఇంధనం కారణమా, కారే కారణమా, రహదారి కారణమా? అసలు ఆ ప్రయాణం సంకల్పించిన వ్యక్తి కారణమా, ఆ వ్యక్తికి జన్మనిచ్చిన తల్లిదండ్రులు కారణమా, వాళ్లను కన్నవాళ్లు కారణమా? ఇలా వెదుక్కుంటూపోతే ఎన్నో కారణాలు కనిపిస్తాయి. చివరికి ఒక్క దగ్గరే అంతమవుతాయి. ఇది అంతర్జాలం లాగా ఒక మాయాజాలం.

అన్నింటికీ భగవంతుడు కారణం కాదు అని తెలుసుకునేంత వరకు ఈ సంఘటనలు మనల్ని బాధపెడుతూనే ఉంటాయి. కాని, శాస్త్రాలు సర్వానికీ కారణం భగవంతుడే అని చెబుతున్నాయి కదా. ఈ చిక్కుముడి వీడటం ఎలా?

కనిపించే ఈ ప్రపంచానికి కారణం భగవంతుడి సృజనాత్మక శక్తి. దానికి మరోపేరు మాయ. దీన్ని అర్థం చేసుకోవాలని ప్రయత్నించి ప్రయత్నించి విజయం సాధించినవాళ్లు మౌనం వహిస్తారు. విఫలమైనవాళ్లు భగవంతుడే కారణం అంటూ బాధపడుతూ ఉంటారు.

ఏది ఏమైనా మన కళ్లముందు జరుగుతున్నదాన్ని మనం నమ్ముతాం. అది లేదు అంటే, ఆ అన్న వ్యక్తిని పిచ్చివాడికింద జమకడతాం. మన కన్నే మనకు ప్రమాణం. దాని వెనక బుద్ధి ఒకటి ఉందని మరచిపోతాం. దాని వెనక వివేకం ఒకటి ఉందని మరచిపోతాం. కనిపించనివి ఎన్నో మనం మన జ్ఞానంతో అంగీకరిస్తున్నాం.

ముందు మనం దైవాన్ని అంగీకరించాలి. చూసిగాని చూడకుండాగాని సత్యాన్ని నమ్మడానికి సిద్ధపడినప్పుడే విశ్వరహస్యాలు తెలుస్తాయి. విశ్వం నడిచే విధానం తెలుస్తుంది. ఏ వస్తువూ అన్ని కాలాల్లో ఒకేవిధంగా ఉండదు. మార్పు సహజం. మనల్ని మనం అంగీకరించినట్లే దైవం చేసే పనిని కూడా అంగీకరించాలి. సృష్టిలో చాలా లోపాలు కనిపిస్తాయి ప్రతి ఒక్కరికీ. పనిగట్టుకుని విమర్శించమని చెబితే, నేనైతే ఈ సృష్టిని ఇలా కాకుండా మరోలా తయారుచేద్దును అని ప్రతి ఒక్కరూ అంటారు!

దేవుణ్ని మార్చేయడానికి సిద్ధపడతారు కొందరు. దేవుడికి బోధ చెయ్యడానికి ఉద్యుక్తులవుతారు ఇంకొందరు. దేవుణ్ని పక్కనపెట్టి తామే దేవుళ్లం అంటారు మరికొందరు. మంచి ధర పలికితే దేవుణ్ని అమ్మేయడానికి ముందుకొస్తారు ఇంకొందరు. చివరికి దేవుణ్ని మాయం చేయడానికీ వెనకాడరు. మంచి జరిగినప్పుడు పొగిడి, చెడు జరిగినప్పుడు దేవుణ్ని తిట్టేవాళ్లను ఏమనాలి?

అన్ని శక్తుల్లోనూ అత్యంత గొప్పది ఇచ్ఛాశక్తి. అది స్వేచ్ఛాయుతంగా మనిషి వాడుకునే సంకల్పశక్తి. దీనితో అద్భుతాలు చెయ్యవచ్చు. ఇది జ్ఞానశక్తిగా క్రియాశక్తిగా మారుతుంది.

కల కను, నిజం చేసుకో అంటారు. కల కనాలి అంటే మనలో ఇచ్ఛాశక్తి పుష్కలంగా ఉండాలి. దీన్ని నడిపించేదే దైవశక్తి. మోక్షం వరకు తీసుకెళ్లేదీ ఇదే శక్తి. దీనిద్వారా నేనైనా నువ్వయినా చివరికి ఏ ప్రాణి అయినా తన ఆధ్యాత్మిక ప్రయాణంలో పురోగమనం సాధించడం తథ్యం.

దేవుణ్ని అర్థం చేసుకోవటం అంటే విశ్వాన్ని అర్థం చేసుకోవటమే. చెట్టును తెలుసుకుంటే అడవి తెలుస్తుంది. నది గురించి తెలుసుకుంటే సముద్రం తెలుస్తుంది. వెలుగు గురించి తెలుసుకుంటే సూర్యుడు తప్పక అర్థం అవుతాడు. శ్రద్ధ-సహనం ఉంటే జరుగుతున్న విపరీతాల వెనక సూత్రధారి ఎవరో తెలియకుండా పోతుందా?

మంచికి మంచే కారణం. చెడ్డకు తప్పనిసరిగా చెడే కారణం. తిరుగులేని ఈ అనివార్య సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకుని దైవాన్ని అర్థం చేసుకోవాలి. ఏది ఎవరు చేస్తున్నారో, ఎవరివల్ల జరుగుతున్నదో, ఎందుకు జరుగుతున్నదో తెలుసుకోవడానికైనా మన విమర్శలను మాని సత్యాన్వేషణ మొదలు పెట్టాలి. అప్పుడు ఎవరు దోషులో ఎవరు నిర్దోషులో తెలిసిపోతుంది!

## ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌఖర్యం అందించడమే ఏపీ ఫైబర్ నెట్ లక్ష్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ అవసరమైన ఈ రోజుల్లో ఇంటింటికి ఇంటర్నెట్ అను బృహత్తర ప్రభుత్వ కార్యక్రమం లో కేబుల్ ఆపరేటర్లు అందరు భాగస్వాములు కావాలని ఏపి ఫైబర్ నెట్ జిల్లా మేనేజర్ గంట మోహనరావు పేర్కొన్నారు. ఏపీ ఫైబర్ నెట్ రూ .190/- లకే వినియోగదారులకు ఇంటర్నెట్ ప్యాకేజీ అందిస్తుంది అని అంతే కాకుండా ప్రతి గ్రామ పంచాయితీ ఆఫీస్ నందు OLTలు ఏర్పాటు చెయ్యడం జరిగింది అని అన్నారు. ప్రతి ఆపరేటర్ APSFL ఇంటర్నెట్ ప్యాకేజీలని వినియోగదారులకు తెలియచేసి కనెక్షన్ లు అందించి సంస్థ అభివృద్ధి కి సహకరిస్తూ తమ వ్యాపార అభివృద్ధి పెంపొందించుకోగలరు అని తెలియచేసారు. అంతే కాకుండా ఆరు నెలల ప్యాకేజీ ఒకేసారి అక్టివేట్ చేసుకుంటే ఒక నెల మరియు 12 నెలలు ఒకేసారి అక్టివేట్ చేసుకుంటే రెండు నెలలు ఉచిత సబ్స్క్రిప్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలియచేసారు. ఇందులో భాగంగా ఈ రోజు పరవాడ ఆఫీస్ నందు మీటింగ్ ఏర్పాటు చేసి సంస్థ కు సంబంధించిన అన్ని విషయాలు కేబుల్ ఆపరేటర్ లకు వివరించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమం లో APSFL మేనేజర్ పిళ్ళాసతీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆసరా పథకాలతో అక్క చెల్లెమ్మలకు ఆర్థిక స్వావలంబన




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు - ప్రియాంక గారు ముఖ్య అతిథులు గా వార్డు ప్రెసిడెంట్ బొట్టా అప్పలరాజు గారి ఆధ్వర్యంలో 4వ విడత ఆసరా కార్యక్రమం 6వ వార్డు లో ఘనంగా నిర్వహించడం జరిగింది.

వెయ్యి కాదు లక్ష కాదు ఏకంగా 79 లక్షల మంది పొదుపు సంఘాల మహిళల జీవితాల్లో సమూల మార్పులకు,వారి ఆత్మగౌరవానికి వైసిపి ప్రభుత్వం జగనన్న పాలన బాసటగా నిలిచింది అంటున్న ప్రియాంక.

నాలుగో విడత ఆసరా పథకం ద్వారా 44 కోట్ల 26 లక్షలు రూ లబ్ది చెక్కును అవంతి గారి - ప్రియాంక గారి చేతులు మీదుగా మహిళలకు అందివ్వడం జరిగింది.

అనంతరం ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా మడం తిప్పకుండా ఆసరా తమ ఖాతాల్లో జమ చేసినందుకు సంతోషం తో మహిళా అక్కాచెల్లెళ్ళు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాబిషేకం చేసి జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించి మళ్ళీ జగనన్నే రావాలి మా బ్రతుకులు మారాలి అంటూ హర్షం వ్యక్తం చేశారు.

కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ పాదయాత్ర లో ఇచ్చిన హామీలకు గానూ మాట తప్పకుండా మడం తిప్పకుండా కరోనా సమయంలో కూడా సంక్షేమం ఆపకుండా పథకాలు అదించిన నాయకుడు జగనన్న అని,నవ రత్నాల సంక్షేమ పథకాలు అమలు పాలనలో ఒక భాగమైన ఆసరా పథకం ఒకటని,ఈ ఆసరా పథకం మహిళా అక్కాచెల్లెళ్ళు కు ఆర్థిక స్వావలంబన కు ఎంతో ఉపయోగకరంగా ఉంటూ పేద మహిళలకు ఆత్మ గౌరవం తో పాటు ఓ ఊతం లా ఉండి 79 లక్షలు మంది పొదుపు మహిళల జీవితాల్లో సమూల మార్పులు కు శ్రీకారం చుడుతుంది అని,డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని చెప్పి 2014 లో అధికారం లోకి వచ్చిన టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు గారు తీరా గద్దెనెక్కాక ఆ హామీ ని తుంగలో తొక్కారు దీనితో ఆ సంఘాలు అన్నీ అప్పుల్లో కూరుకుపోయాయి వీరి దుస్థితిని నాడు పాదయాత్ర లో గమనించిన జగనన్న వైయస్సార్ చేయూత ,ఆసరా ,సున్నా వడ్డీ ,పథకాలు ద్వారా వారి ఆర్థిక కష్టాలు తీర్చి మహిళా అక్కాచెల్లెళ్ళు మనసుల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారే అని,ఈరోజు 4వ విడత ఆసరా పథకం కింద 6వ వార్డు లో 44 కోట్ల 26 లక్షలు రూ నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగింది అని,ఆయన మహిళా పక్షపాతి కనుక వైసిపి ప్రభుత్వం లో అన్నింటా మహిళలకు పెద్దపీట వేసారని,రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆయన పక్షాన నిలబడి ఫ్యాన్ గుర్తు పై ఓటేసి ఆయన్ని గెలిపించాలని జగనన్న ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలి లో నన్ను యంయల్ఏ గా గెలిపించాలని పిలుపునిస్తూ మాట్లాడారు.

అనంతరం 4000 వేలు మందికి అవంతి గారి - ప్రియాంక చేతులు మీదుగా ఆత్మీయ విందు ను వడ్డన చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు - 6వ వార్డు వైసిపి శ్రేణులు - సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు - కార్యకర్తలు - సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## షర్మిల రాకతో వైసీపీ పని అయిపోయింది.. జగన్ పై జాలి కలుగుతోంది



ఏపీ కాంగ్రెస్ బాధ్యతలను వైఎస్ షర్మిల తీసుకోవడంతో వైసీపీ పని అయిపోయిందని సీఎం జగన్ పై తనకు జాలి కలుగుతోందని ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణు కుమార్ రాజు అన్నారు. వైసీపీ ఫినిష్ అయిపోయినట్టే అని అన్నారు. జగన్ పార్టీలో ఉన్న వారు చాలా మంది కాంగ్రెస్ నుంచి వెళ్లినవారేనని... ఇప్పుడు వీరిలో చాలా మంది ఆ పార్టీలో ఇబ్బందిగా ఉంటున్నారని చెప్పారు.

ఒక ఎమ్మెల్యేకు సంవత్సరం, ఒకటిన్నర సంవత్సరం నుంచి సీఎం అపాయింట్ మెంట్ లేకపోతే అదేం పార్టీ... దిక్కుమాలిన పార్టీ అని అన్నారు. ఇది చాలా అవమానంతో కూడుకున్న వ్యవహారమని... అలాంటి పార్టీలో ఎమ్మెల్యేలు ఉండటం వారికి సిగ్గుచేటని చెప్పారు. వీరిలో చాలా మంది కాంగ్రెస్ పార్టీ వారే కనుక... రాబోయే రోజుల్లో వైసీపీ నుంచి కాంగ్రెస్ కు పెద్ద ఎత్తున వలసలు ఉంటాయని అన్నారు. షర్మిల వల్ల వైసీపీ ఓటు బ్యాంకు కనీసం 10 శాతం చీలుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పారు.

ఏపీలో బీజేపీ - జనసేన మధ్య, జనసేన - టీడీపీ మధ్య పొత్తు ఉందని... అయితే, ఈ మూడు పార్టీలు కలవాల్సి ఉందని విష్ణు రాజు అన్నారు. ఈ మూడు పార్టీలు కలిస్తే 150 స్థానాలను గెలుచుకుంటాయని జోస్యం చెప్పారు.

## జగన్ 'వైనాట్ 175' వెనుక దొంగ ఓట్ల కుట్ర



**విజయవాడ:** సీఎం జగన్ 'వైనాట్ 175' వెనుక దొంగ ఓట్ల ద్వారా లబ్ధి పొందాలనే కుట్ర దాగి ఉందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. విజయవాడలో 'గావ్ చలో అభియాన్'ను ఆమె ప్రారంభించారు. ఓటర్ల జాబితాలో వైకాపా ఎన్నో అక్రమాలకు పాల్పడుతోందన్నారు. ఒక్క తిరుపతి ఉప ఎన్నికలోనే 35 వేల దొంగ ఓట్లు వేయించారని మండిపడ్డారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నింటినీ ప్రజలకు వివరించి జగన్ కుట్రలను అడ్డుకుంటామని చెప్పారు. జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.కోట్లు మంజూరు చేసిందన్నారు. కేంద్రం సహకారం లేకుండా రాష్ట్రం చేసిందొక్కటీ లేదని విమర్శించారు. ఎన్నికల్లో పొత్తుల విషయం తమ అగ్రనాయకత్వం ఆలోచిస్తోందని పురందేశ్వరి తెలిపారు.

## రాష్ట్ర పర్యాటక శాఖలో ఆస్తులు ప్రైవేటు పరం పేరిట భారీ స్కాం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రం ఎన్నికలకు సమాయత్తం అవుతున్న దశలో రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రంలోని పర్యాటక స్థలాలు అన్నింటిని ప్రైవేట్ పరం చేసే భారీ కుంభకోణానికి తెరలేపారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా ఒత్తిడితో వైయస్సార్ కాంగ్రెస్ పెద్దలకు బంగారు బాతు గుడ్డు లాంటి వెయ్యి కోట్ల రూపాయల విలువైన హోటళ్లు , రిసార్ట్ లు, బీచ్ ఫ్రంట్ లను కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నం ప్రారంభమైంది. ఎన్నో దశాబ్దాలుగా పర్యాటక శాఖకు ఏటా వందల కోట్ల ఆదాయం ఇస్తూ వస్తున్న ఈ ఆస్తులను 20 కోట్ల కు కేవలం మూడు రోజుల వ్యవధిలో తమ వారికి కట్టపెట్టేందుకు పర్యాటకశాఖ తో షార్ట్ టెండర్ నోటీస్ ఇప్పించారు. కేవలం మూడు రోజుల్లో ఈ పర్యాటక ఆస్తులను అంచనా వేసి దక్కించుకోవడం కొత్త వారి వల్ల సాధ్యం కాదు.ముందుగా నిర్ణయించిన వ్యక్తులకు మంత్రి ఇష్ట ప్రకారం కట్టపెట్టేందుకు పర్యాటకశాఖ ప్రయత్నం చేస్తుంది. ఇందుకోసం గిరిజన చట్టాలను, కోస్తా నియంత్రణ మండలి చట్టాలను ఉల్లంఘించి మరీ నోటిఫికేషన్ విడుదల చేశారు.

రాష్ట్ర పర్యాటక శాఖకు బంగారు బాతు గుడ్డు లాంటి విశాఖపట్నం యాత్రినివాస్, విశాఖ మన్యం లోని తైడా జంగిల్ ఫారెస్ట్, బుర్ర గుహలకు సమీపంలోని అనంతగిరి రిసార్ట్స్, ఆంధ్ర ఊటీగా పేరుమీద అరకు వ్యాలీ రిసార్ట్ , మయూరి రిసార్ట్స్, లంబసింగిలో కొత్తగా కట్టిన రిసార్ట్స్, విజయవాడలో అత్యంత ఆకర్షణీయమైన మయూరి రిసార్ట్స్, చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి రిసార్ట్, కర్నూలు, నెల్లూరు, కడప అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని పర్యాటకశాఖ ఆస్తులు అన్నింటిని కేవలం సంవత్సరానికి 20 కోట్ల రూపాయల ఆదాయం కోసం పర్యాటకశాఖ షార్ట్ టెండర్ పిలిచింది. విచిత్రంగా వీటిపై ఇప్పటికే 100 కోట్ల రూపాయలకు పైగా ఆదాయం, 50 కోట్ల లాభం వస్తుంది. 1100 మందికి పైగా ఉద్యోగులు వీటి ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. వీరి పొట్ట కొట్టి ఈ ఆస్తులను వైఎస్సార్ కాంగ్రెస్ పెద్దల పరం చేసేందుకు మంత్రి రోజా ప్రయత్నించడం, అధికారులు నిబంధనలకు విరుద్ధం, పర్యాటక శాఖ కు నష్టం అని తెలిసినా ముందు కు వెళ్ళడం నిజంగా దురదృష్టకరం.

నెల రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలుపడుతున్న సమయంలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోకూడదు అనేది ఎన్నికల నిబంధనావళి.ఈ ఆస్తులపై ప్రభుత్వం 180 కోట్ల రూపాయల రుణాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పటికే తీసుకొచ్చింది. ఇన్ని చేసిన తర్వాత అకస్మాత్తుగా వీటిని ప్రైవేటుపరం చేయటమంటే కచ్చితంగా వీటిని కొల్లగొట్టేయటమే. ఒక ఋషికొండ కోసమే 550 కోట్ల రూపాయలకు నీళ్ల ప్రాయం గా ఖర్చు చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరానికి కేవలం 20 కోట్ల ఆదాయం పేరిట ప్రైవేటు వ్యక్తులకు వెయ్యి కోట్ల రూపాయలు ఆస్తులను అపహగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రిటైర్డ్ ఐ పీ ఎస్ అధికారి సి. ఆంజనేయ రెడ్డి లాంటి నిజాయితీపరులైన అధికారులు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖను దేశంలోనే అత్యున్నతమైనదిగా తీర్చిదిద్దగా, రోజా వంటి అవినీతిపరులైన మంత్రులు దానిని పూర్తిగా లంచాల కోసం అమ్మివేస్తున్నారు. ఆర్థిక అక్రమాలు చిరునామా అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వాటిని ప్రోత్సహిస్తున్నారు . ఈ చర్యల ద్వారా గిరిజన చట్టాలను నిబంధనలో ఉల్లంఘిస్తున్నారు.

**గిరిజన ప్రాంతాల్లో పర్యాటక ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం 1/ 70 నిబంధనలకు విరుద్ధం**

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖకు గిరిజన ప్రాంతాల్లో ఎక్కువ ఆస్తులున్నాయి. ప్రైవేట్ వ్యక్తులు ఇక్కడ హోటళ్లు , రిసార్ట్ లు నిర్మించకూడదని నిబంధన ఉన్నందున ప్రభుత్వ సంస్థ పేరుతో రాష్ట్ర పర్యాటక శాఖ హోటల్లను నిర్మించింది. ఇప్పుడు వీటిని ప్రైవేట్ వ్యక్తుల పరం చేయటం 1/70 చట్టానికి విరుద్ధం."నా ఎస్సీలు నా ఎస్టీలు"అని పదే పదే గొంతు చించుకొనే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు ఇది విరుద్ధం. పర్యాటక శాఖకు గిరిజన ప్రాంతాల్లో ఆస్తులను నిర్వహించే సామర్థ్యం లేకపోతే గిరిజన సంస్థలకు, సంఘాలకు లేదా ట్రై కార్ కు వీటిని అప్పగించాలి. అందుకు విరుద్ధంగా ప్రైవేట్ పెత్తందారులకు కట్టబెడితే రాష్ట్ర పర్యాటక శాఖ గిరిజన చట్టాలు ఉల్లంఘించినట్లే అవుతుంది.

**సముద్ర తీర ఆస్తుల ప్రైవేటీకరణ సి ఆర్ జెడ్ నిబంధనలకు విరుద్ధం**

గిరిజన ప్రాంతాల తర్వాత పర్యాటక శాఖకు సముద్ర తీరంలో ఎక్కువ ఆస్తులు ఉన్నాయి. ఇక్కడ కూడా ప్రభుత్వ సంస్థ పేరిట పర్యాటకశాఖ కోస్తా నియంత్రణ మండలి నోటిఫికేషన్ పరిధిలో కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖల నుంచి అనుమతులు పొందింది. అనుమతులకు విరుద్ధంగా ఇప్పుడు ప్రైవేటు వ్యక్తుల పరం చేయటం చెల్లదు. గ్రీన్ ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు తీర్పుల మేరకు సి ఆర్ జెడ్ పరిధిలోని ప్రైవేట్ ఆస్తులను గతంలో తొలగించారు. ఈ వాస్తవాలను గ్రహించకుండా వీటిని ప్రైవేట్ పరం చేసేందుకు అధికారులు టెండర్ల పిలవడం విరుద్ధం.




**నెల రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడతుండగా మూడు రోజుల షార్ట్ టెండర్ పేరిట 1000 కోట్ల ఆస్తులు కట్టబెట్టటమా?**

నెల రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలవడనుండగా దశాబ్దాలుగా రాష్ట్ర పర్యాటక శాఖ చేతిలో ఉన్న 1000 కోట్లకు పైగా ఆస్తులను మూడు రోజుల వ్యవధిలో షార్ట్ టెండర్ నోటిస్ పేరిట ప్రైవేటు పరం చేయనుండడం పలు అనుమానాలకు ఆస్కారం ఇస్తుంది. ముందుగానే ఎంపిక చేసుకున్న కొందరికి పర్యాటకశాఖ ఆస్తులను ధారాదత్తం చేసేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా ఒత్తిడితో ఈ నోటీసు వెలుబడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజంగా ప్రభుత్వానికి పర్యాటకశాఖ ఆస్తులను ప్రైవేటుపరం చేసే ఉద్దేశం ఉంటే నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల పాటు ఎందుకు మౌనంగా వున్నారో అధికారులే చెప్పాలి. ఎన్నికల ముందు హడావుడి నిర్ణయాలను గతంలో కోర్టులు తప్పుపట్టాయి . ఈ వాస్తవాన్ని గ్రహించి ఈ షార్ట్ టెండర్ ను రద్దుచేసి ప్రభుత్వ పరంగానే పర్యాటకశాఖ ఆస్తులను కొనసాగించాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో న్యాయస్థానాలను ఆశ్రయించడం మినహా మరో మార్గం లేదని స్పష్టం చేస్తున్నాం.

**1100 మంది ఉద్యోగులను ఏం చేస్తారు?**

రాష్ట్ర ప్రభుత్వ అహంకారపూరిత పెత్తందారీ నిర్ణయాల కారణంగా ఇప్పటికే వేలాది మంది కాంట్రాక్టు ఉద్యోగులు రోడ్డున పడ్డారు. తాజాగా పర్యాటక శాఖ నిర్ణయం కారణంగా ఎన్నో దశాబ్దాలుగా పర్యాటకశాఖ హోటల్లో, రిసార్ట్స్ లో పనిచేస్తున్న 1100 మందికి పైగా ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకం కానుంది. ఈ ఉద్యోగులను ప్రభుత్వం తన ప్రైవేటీకరణ ప్రయత్నాలతో తొలగించే ప్రయత్నాలు ప్రారంభించింది. ఎన్నికల సమయంలో బుర్ర వున్న ఏ ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు తీసుకోదు. పర్యాటకశాఖ ఆస్తుల ప్రైవేటుపరం వ్యవహారం ముఖ్యమంత్రికి తెలిసే జరిగిందా? లేదా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికలకు సిద్ధంగా వున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకొని రాష్ట్ర పర్యాటక ఆస్తులు ప్రైవేటుపరం చేసే టెండర్ ను ఉపసంహరించి ఉద్యోగులను ప్రభుత్వ పరంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమం లో చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త పి వి స్ న్ రాజు, రూప పాల్గొన్నారు.

# మీరు క్యాన్సర్ బారీన పడకుండా లైఫ్ స్టైల్లో మార్పులు చేసుకోండి!



క్యాన్సర్ ఒక ప్రాణాంతక వ్యాధి. ఇది అసాధారణ కణాల అనియంత్రిత పెరుగుదల ద్వారా వర్గీకరించబడుతుంది. క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రమాదకరమైన వ్యాధి. రోజురోజుకు క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య, మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణం క్యాన్సర్ అని అనేక గణాంకాలు చెబుతున్నాయి.

క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయినప్పటికీ, క్యాన్సర్ కణాలు మీ శరీరం అంతటా వ్యాపిస్తే మరణానికి కారణమవుతాయి. వ్యక్తులు మరియు కుటుంబాలు రెండింటిపై వినాశకరమైన ప్రభావాన్ని చూపే క్యాన్సర్ గురించి ప్రజలలో అవగాహన ఉండాలి.

మన లైఫ్ స్టైల్ అలవాట్లు శరీర కణాలను ప్రభావితం చేస్తాయి. దీంతో క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మరియు నిద్ర విధానాలను అనుసరించడం వంటి జీవనశైలి మార్పులు క్యాన్సర్‌ను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. క్యాన్సర్‌ను నివారించడానికి అత్యంత ముఖ్యమైన జీవనశైలి మార్పులలో ఒకటి పొగాకు వంటి వ్యసనపరుడైన పదార్థాలను వదిలివేయడం. ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ధూమపానం ప్రధాన కారణం. ఇది మూత్రాశయం, మూత్ర పిండాలు మరియు గొంతు క్యాన్సర్‌తో సహా అనేక రకాల క్యాన్సర్‌లకు కూడా కారణం కావచ్చు.

**రోగనిరోధక శక్తి:** క్యాన్సర్‌కు ఖచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. కానీ తక్కువ రోగనిరోధక శక్తి క్యాన్సర్ కణాలు లేదా కణితుల అభివృద్ధికి దారితీస్తుంది. ఒక వ్యక్తి యొక్క రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు, వైరల్ కణాలు శరీరంలోకి ప్రవేశించి అనేక ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం. ఇది క్యాన్సర్ అవకాశాలను గణనీయంగా తగ్గిస్తుంది.

**ఆరోగ్యకరమైన బరువును నిర్వహించండి:** ప్రతి వ్యక్తి ఆహారం మరియు వ్యాయామం ద్వారా ఆరోగ్యకరమైన బరువును కాపాడుకోవాలి. ఎందుకంటే, ఇది మంచి రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది. సాధారణంగా, ప్రజలు ఊబకాయాన్ని తీవ్రమైన వ్యాధిగా పరిగణించరు. కానీ రొమ్ము, పెద్దప్రేగు మరియు ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ వంటి అనేక రకాల క్యాన్సర్‌లకు ఇది ప్రమాద కారకాన్ని గణనీయంగా పెంచుతుందని ఒక అధ్యయనం సూచిస్తుంది. అలాగే, ఇది మధుమేహం, రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ వంటి ప్రమాదకరమైన పరిస్థితులను కలిగిస్తుంది.

**ఆరోగ్యకరమైన ఆహారం:** పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు లీన్ ప్రోటీన్లతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం బరువు నిర్వహణ మరియు క్యాన్సర్ నివారణకు సహాయపడుతుంది. ఈ ఆహారాలలో పోషకాలు మరియు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కారక పదార్థాల నుండి శరీరాన్ని రక్షిస్తాయి. ఆల్కహాల్ వినియోగాన్ని తగ్గించడం లేదా పూర్తిగా నివారించడం కూడా క్యాన్సర్‌ను నిరోధించడంలో సహాయ పడుతుంది. అలాగే, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినడం మర్చిపోవద్దు.

**పరీక్షలు మరియు స్క్రీనింగ్ రొటీన్:** ఈ మార్పులతో పాటు, రెగ్యులర్ క్యాన్సర్ స్క్రీనింగ్‌లు, లైంగికంగా సంక్రమించే కొన్ని ఇన్‌ఫెక్షన్‌లకు వ్యతిరేకంగా టీకాలు వేయడం మరియు సాధారణ శారీరక శ్రమ కూడా క్యాన్సర్ నివారణకు ముఖ్యమైనవి. ఈ మార్పులు క్యాన్సర్ నివారణకు హామీ ఇవ్వలేనప్పటికీ, అవి కొన్ని రకాల క్యాన్సర్‌లను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించగలవు. ఈ ఆరోగ్యకరమైన అలవాట్లను అవలంబించడం ద్వారా, వ్యక్తులు వారి ఆరోగ్యాన్ని నియంత్రించవచ్చు మరియు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

# మెంతులని ఇలా తీసుకుంటే బాడీలో కొలెస్ట్రాల్ తగ్గుతుంది



ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందులో మన ఇంట్లో ఉండే ఎన్నో పదార్థాలే చాలా ఆరోగ్య ప్రయోజనాలని ఇస్తాయి. అందులో మెంతులు కూడా ఉన్నాయి. మెంతులని కూరలు, పచ్చళ్ళలో వాడతారు. అంతేకాదు, జుట్టుకి మంచి పోషణని అందించడంలో కూడా మెంతులు ముందుంటాయి. మెంతులు చేదుగా ఉన్నప్పటికీ ఇందులో పోషకాలు, మినరల్స్ శరీరానికి ఎంతో అవసరం. మెంతుల్లో ఫైబర్, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో మెంతుల నీరు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం.

**ఇన్‌ఫ్లమేషన్** మెంతుల్లో ఎన్నో అణువులు ఉంటాయి. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ని తగ్గించడంలో సాయపడతాయి. కాబట్టి, గౌట్, ఆస్తమా వంటి సమస్యలతో బాధపడేవారు వీటిని తీసుకోవచ్చు. మెంతుల్లో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ సి, నియాసిన్, పొటాషియం, ఐరన్, ఆల్కలాయిడ్స్ కలిగి ఉన్నాయి. అసిడిటీ ఉన్నవారు ప్రతిరోజూ ఉదయాన్నే నానబెట్టిన మెంతులు ఓ టీస్పూన్ తీసుకోవడం మంచిది.

**జీర్ణక్రియ** మెంతుల నీటిని తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. దీనిలోని పీచు పదార్థం అజీర్ణం, మలబద్ధకం, వాతాన్ని నయం చేస్తుంది. ఇది ఆహారం నుండి పోషకాలను బాడీ గ్రహిస్తుంది.

**షుగర్** షుగర్ ఉన్నవారికి మెంతులు ఓ గొప్ప ఔషధమని చెప్పొచ్చు. మెంతుల్లో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించి కంట్రోల్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. రోజు ఉదయాన్నే ఖాళీ కడుపుతో మెంతుల నీరు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. దీని వల్ల మధుమేహం ఉన్నవారు ఈ నీటిని తాగడం మంచిది. మరీ ముఖ్యంగా నానబెట్టి ఆ నీటిని తాగితే మంచిది.

**కొలెస్ట్రాల్ తగ్గడం** అదే విధంగా, మెంతులను ఫుడ్‌లో చేర్చడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ని కరిగిపోతుంది. ముఖ్యంగా రక్తనాళాలల్లో పేరుకుపోయిన కొవ్వుని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీని వల్ల కార్డియో వాస్కులర్ వంటి వ్యాధులను దూరం చేయడంలో హెల్ప్ చేస్తుంది.

**ఇమ్యూనిటీ** మెంతుల్లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇమ్యూనిటీ బలపరుస్తుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. మెంతులు వాడడం వల్ల చర్మంతో పాటు జుట్టుకి కూడా మేలు చేస్తాయి.

# మీ గుండెను పదికాలాల పాటు పదిలంగా ఉంచే ఆహారాలు



గత కొన్నేళ్లుగా చూస్తే ప్రపంచ వ్యాప్తంగా గుండె జబ్బుల భారిన పడే వారి సంఖ్య అధికమయ్యాయి. ఇక మన భారత దేశం విషయానికి వస్తే గుండె వ్యాధులతో గురయ్యే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తున్నాయి. ఎందుకంటే మన దేశంలో ఎక్కువమంది నూనెలు వాడటం మరియు అనారోగ్యకర జీవన శైలి ఎక్కువగా అనుసరిస్తూ ఉంటారు. మీరు మీ గుండెను పదిలంగా ఉంచాలి అనుకుంటే.. రోజు తినే ఆహారంలో ఒమేగా-3 ఫాటీ ఆసిడ్ ఉండేలా చూసుకోవాలి.

*సహజమైన ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్ అహారాలు*

**వాల్‌నట్స్:** వాల్ నట్స్ వల్ల ఆరోగ్యానికి కలిగే ఉపయోగాల గురించి అందరికి తెలుసు. వాల్ నట్స్ లో ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్ తో పాటు కాపర్, విటమిన్ 'E' మరియు మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. కానీ వాల్ నట్స్ ప్రభావం వలన శరీరంలో వేడి పెరుగుతుంది. ఈ విషయాన్నీ దృష్టిలో పెట్టుకొని వేసవిలో వాల్ నట్స్‌ని ఎక్కువగా తినకూడదు.

**సోయాబీన్:** శాఖాహారులకు ప్రోటీన్ ఎక్కువగా అందించే ఆహారం సోయాబీన్. అంతేకాకుండా ఒమేగా-3 మరియు ఒమేగా-6 ఫాటీ ఆసిడ్‌లు సోయాబీన్స్‌లో పుష్కలంగా ఉంటాయి. వీటిని మన తినే డైట్‌లో క్రమంగా తప్పకుండా తినటం వలన శరీరానికి ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం మరియు ఫైబర్ వంటి పోషకాలు కూడా అందిస్తాయి.

**అవిసెగింజలు:** శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండెను పదికాలాల పాటు పచ్చగా ఉంచే ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ అవిసె గింజలు అధికంగా ఉంటాయి. అంతేకాకుండా వీటిలో మెగ్నీషియం, విటమిన్ C వంటి పోషకాలను కలిగి ఉంటాయి.

**చేపలు:** మాంసాహారులకు ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్‌లను కలిగి ఉండే గొప్ప గొప్ప మూలం చేపలు అనే చెప్పాలి. ఎక్కువగా సాల్మన్ ఫిష్ తింటే మంచిది. అంతేకాకుండా చేపల ద్వారా శరీరానికి మెగ్నీషియం, పొటాషియం, ప్రొటీన్లు, విటమిన్ B5 లభించడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

**గుడ్లు:** గుడ్లని ముఖ్యంగా ప్రోటీన్ యొక్క మూలంగా పరిగణిస్తారు. కానీ ఎవరికీ తెలియని విషయం ఏంటంటే ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్ కూడా పుష్కలంగా ఉంటుంది. కావున రోజు అల్పాహార సమయంలో రెండు ఉడకబెట్టిన గుడ్లని ఖచ్చితంగా తింటే మీ గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

# కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగుతున్నారా?



చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు కూల్ డ్రింక్స్ చాలా ఇష్టంగా తింటూ ఉంటారు. దప్పిక తీరుతుందని చల్లగా ఉండే పానీయాన్ని గడ గడ తాగేస్తుంటారు. ఇంటికి అతిథులు వచ్చినా, మనం టూర్లకు వెళ్లినా కూల్ డ్రింక్ కచ్చితంగా ఉండాలి. అయితే కూల్ డ్రింక్స్‌లో చక్కెర ఎక్కువగా ఉంటుంది తప్ప ఎలాంటి పోషకాలు ఉండవు. ఈ పానీయాలు కేవలం బరువు పెంచుతాయి తప్ప ఎలాంటి ప్రయోజనాలు ఉండవు అని హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ చేసిన అధ్యయనంలో తేలింది. మితిమీరి కూల్ డ్రింక్స్ తాగే పురుషులకు గుండె జబ్బు వచ్చే ప్రమాదం 20 శాతం వరకు పెరుగుతుంది. శీతల పానీయాలు తాగే పిల్లలు ఏటా 3 - 5 కిలోల బరువు పెరుగుతున్నట్టు పరిశోధకులు చెబుతున్నారు. ఈ పానీయాలలోని యాసిడ్స్ దంతాల ఎనామిల్‌కు హాని కలిగిస్తాయి, ఇది దంత సమస్యలను కలిగిస్తుంది. ఇంకా, వాటిలోని కెఫిన్ నిద్రలేమికి దారితీస్తుంది. కార్బోనేటేడ్ కూల్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలని పోషకాహార నిపుణురాలు సూచించారు. వీటిలోని ఫాస్పోరిక్ యాసిడ్ (H3PO4) ఎముకలు, శరీరంలోని ఇతర భాగాల నుంచి కాల్షియంను లీచ్ చేస్తుంది, ఇది కాల్షియం లోపానికి దారి తీస్తుంది. దీన్నే హైపోకాల్సెమియా అని పిలుస్తారు.

ఎముకల ఆరోగ్యానికి హాని చేసే పోషకాలు గురించి పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా ఇన్‌స్టాగ్రామ్ పేజ్‌లో షేర్ చేసుకున్నారు.

**మెగ్నీషియం** మెగ్నీషియం ఎముకల నిర్మాణంలో భాగం అవుతుంది, ఇది ఎముకలను బలోపేతం చేయడానికి కీలక పాత్ర పోషిస్తుంది.

**పొటాషియం** ఇది మూత్రపిండాలలో కాల్షియం ఆరోగ్యకరమైన సంతులనాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది, ఇది ఎముకలు నష్టం నుంచి రక్షిస్తుంది, శరీరంలో యాసిడ్-బేస్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

**విటమిన్ సి** పండ్లు కూరగాయల్లో సమృద్ధిగా లభించే విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది, ఎముకలు విరిగిపోకుండా కాపాడుతుంది.

**ఫాస్ఫరస్** ఎముకల పెరుగదలకు ఫాస్ఫరస్ ముఖ్యమైనది, ఎముకల అభివృద్ధికి తగినంత ఫాస్ఫరస్ తీసుకోవడం చాలా ముఖ్యం. తక్కువ సీరం ఫాస్ఫేట్ స్థాయిలు పోషకాహార లోపాన్ని సూచిస్తాయి, ఇది ఎముకల పగుళ్లు, బోలు ఎముకల ప్రమాదాన్ని పెంచుతుంది.

**విటమిన్ కె** ఆకు కూరలలో ఉండే విటమిన్ కె కార్బాక్సిలేషన్ అనే ప్రక్రియ ద్వారా ఎముకల ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ఇది ఎముక ప్రోటీన్‌లను సక్రియం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

**జింక్** జింక్ 200 కంటే ఎక్కువ ఎంజైమ్‌లలో కీలకమైన భాగం. కొల్లాజెన్ సంశ్లేషణ, ఎముక ఖనిజీకరణకు ఇది అవసరం.

**విటమిన్ బి12** డిఎన్ఎ సంశ్లేషణకు విటమిన్ బి12 అవసరం. విటమిన్ బి12 ఎముకలను నిర్మించే ఆస్టియోబ్లాస్ట్‌ల కార్యకలాపాలను ప్రేరేపిస్తుంది. ఇది జీవక్రియ మార్గాలలో ఫోలేట్, విటమిన్ బి6 వంటి ఇతర బి విటమిన్లతో కూడా అనుసంధానమై ఉంటుంది.

**ప్రొటీన్** తగినంత ప్రోటీన్ తీసుకోవడం వల్ల కాల్షియం శోషణను మెరుగుపడుతుంది, ఇన్సులిన్ లాంటి గ్రోత్ ఫ్యాక్టర్ 1 స్రావాన్ని పెంచుతుంది, లీన్ బాడీ మాస్‌ను ప్రోత్సహించి ఎముక ఆరోగ్యాన్ని సానుకూలంగా ప్రభావితం చేస్తుంది.

ఆరోగ్యాన్ని దెబ్బతీసే కూల్ డ్రింక్స్‌కు బదులుగా పుచ్చకాయ, కర్బూజ పండ్లు, పండ్ల రసాలు తీసుకోవాలి. వీటిలోనూ చక్కెర లేకుండా తాగితే మరీ మంచిది. సాధ్యమైనంత వరకు మంచి నీటిని ఎక్కువగా తాగేందుకు ప్రయత్నించాలి.

# ఇలా చేశారంటే వారం రోజుల్లోనే సహజంగా మీ అధరాలకు గులాబీ రంగు



కొంతమందికి పెదవులపై నల్లని ట్యాన్ పేరుకుపోయి అంద విహీనంగా తయారవుతాయి. సాధారణ కారణాలు సూర్య రశ్మి, డీహైడ్రేషన్, ధూమపానం, స్పైసీ ఫుడ్ తినడం వంటి అలవాట్ల కారణంగా పెదాలు నల్లబడటానికి దారితీస్తాయి. జీవనశైలిలో కొద్దిపాటి మార్పు చేయడం వల్ల సహజంగా గులాబీ పెదాలను పొందవచ్చు. అదరాలు గులాబీ రంగు పొందాలంటే ఈ కింది హోం రెమెడీస్ ట్రై చేయండి.

**షుగర్ స్క్రబ్:** షుగర్ స్క్రబ్‌తో పెదాలను ఎక్స్‌ఫోలియేట్ చేయడం వల్ల డెడ్ స్కిన్ సెల్స్ తొలగిపోతాయి. చక్కెరలో తేనె చుక్కలు కొన్నింటిని వేసి షుగర్ స్క్రబ్ తయారు చేసుకోవాలి. దీనిని పెదాలకు స్క్రబ్‌ని అప్లై చేసి కొన్ని నిమిషాల పాటు వృత్తాకారంలో మసాజ్ చేయాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. షుగర్ స్క్రబ్‌లోని చక్కెర పెదవులపై మృత కణాలను సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. తేనె పెదాలను తేమగా ఉంచి, పోషణ అందిస్తుంది.

**లిప్ మాస్క్:** లిప్ మాస్క్‌లు పెదాలను హైడ్రేట్‌గా ఉంచి పోషణను అందిస్తాయి. మార్కెట్లో ఎన్నో రకాల లిప్ మాస్క్‌లు అందుబాటులో ఉన్నాయి. తేనె, అలోవెరా జెల్, కొబ్బరి నూనెను కలిపి ఇంట్లోనే సహజ సిద్ధంగా తయారు చేసుకోవచ్చు. దీనిని పెదాలపై అప్లై చేసి 15-20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. లిప్ మాస్క్ పెదాలను మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది.

**SPF లిప్ బామ్:** SPFతో లిప్ బామ్‌ను ఉపయోగించడం వల్ల పెదాలను సూర్యుడి హానికరమైన కిరణాల నుంచి రక్షించుకోవచ్చు. ఇది పెదాలను పొడిగా చేసి, రంగు మారడానికి కారణమవుతుంది. ప్రతి రోజూ పెదాలకు SPF లిప్ బామ్ రాసుకోవడం మర్చిపోకూడదు.

**తగినంత నీళ్లు తాగాలి** పెదాలు మాత్రమే కాకుండా శరీరం కూడా ఆరోగ్యంగా ఉండాలంటే పుష్కలంగా నీరు తాగాలి. రోజుకు కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్ల తాగాలి. తగినంత నీళ్లు తాగడం వల్ల పెదాలు ఎండిపోకుండా ఎల్లప్పుడూ తేమగా ఉంటాయి.

**ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి:** పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు అధికంగా తీసుకోవాలి. వీటిల్లోని పోషకాలు పెదాలను తేమగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడుతుంది. అలాగే అవసరమైన విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉండే ఆహారాలు కూడా తీసుకోవాలి.

**తగినంత నిద్ర అవసరం:** తగినంత నిద్ర లేకపోయినా పెదాల పగుళ్లు ఏర్పడి, పొడి బారిపోతుంటాయి. ప్రతి రోజు 7-8 గంటలు తప్పనిసరిగా నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి.

**ధూమపానం మానేయాలి:** సిగరెట్ అలవాటు దూరం చేయడం వల్ల పెదాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయ పడుతుంది. ధూమపానం చర్మంలో కొల్లాజెన్, ఎలాస్టిన్‌ను తగ్గిస్తుంది. ఫలితంగా పెదవులు పొడిబారతాయి.

**వైద్యుడిని సంప్రదించాలి:** పెదవులు విపరీతంగా పొడిగా ఉన్నా, పగిలినట్లు లేదా రంగు మారినట్లు అనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మర్చిపోకండి. అంతర్లీన వైద్య సమస్యల వల్ల కూడా పెదవులు రంగు మారడం సంభవించచ్చు.

# డయాబెటిస్ కు చెక్ పెట్టే కరివేపాకు, తిప్పతీగ, వేప




డయాబెటిస్ రోగులు ఈ 3 రకాల మొక్కలతో బ్లడ్ షుగర్‌ని నియత్రించుకోవచ్చు. డయాబెటిస్ రోగులు వారి ఆరోగ్య రక్షణకు ఎన్నో రకాల ఔషధాలతో పాటు ఇన్సులిన్ ఇంజక్షన్‌ని కూడా తీసుకుంటారు. కానీ కొన్ని సహజమైన విధానాల ద్వారా డయాబెటిస్‌ని నియత్రించవచ్చు. డయాబెటిస్ సాధారణంగా చెడు ఆహారపు అలవాట్లు మరియు అనారోగ్యకర జీవన శైలి వల్ల సంభవిస్తుంది. కొందరిలో ఈ వ్యాధి జన్యపరంగా కూడా సంభవిస్తుంది.

ఇప్పటి వరికు నిపుణులు డయాబెటిస్‌కి సరైన చికిత్స ఇంతవరకు తెలుసుకోలేక పోయారు. ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు డైట్‌ని అనుసరించటం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. కొన్ని రకాల మొక్కల సహాయంతో షుగర్ స్థాయిలను నియంత్రించవచ్చు. భారతదేశానికి చెందిన ప్రముఖ ఆరోగ్య నిపుణులు శరీరంలో గ్లూకోస్ స్థాయిని నియంత్రించే ఆకుపచ్చ మొక్కల గురించి

**కరివేపాకు** సాధారణంగా కరివేపాకును దక్షిణ భారత వంటకాలలో ఉపయోగిస్తారు. వీటిలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ కరివేపాకుతో టీని తయారు చేసుకొని తాగడం ద్వారా మధుమేహ రోగులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి.

**తిప్పతీగ** కరోనా వచ్చిన వారిలో తిప్పతీగలోని మూలికలు రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడతాయి. కాకపోతే ఉదయాన్నే ఈ తిప్పతీగని తీసుకోవాలి. ఇది శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది.

**వేప** వేపలోని ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉన్నాయని మన అందరికి తెలుసు. దీని ఆకులు, పండ్లు, పువ్వులు, బెరడు మరియు కలపను ఎన్నో ఔషధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. ఉదయాన్నే నిద్రలేచి దీని పచ్చి ఆకులను నమిలి తినడం ద్వారా గ్లూకోజ్ స్థాయి అదుపులో ఉంటుందని తెలుపుతున్నారు.

## శాండ్ హిల్స్‌పై పౌష్య పౌర్ణమి విశేష పూజలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం సిటీ శాండ్ హిల్స్ (బాబాజి కొండపై) వేంచేసియున్న ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానములో పౌష్య పౌర్ణమి సందర్భముగా ఈ నెల 25వ తేది గురువారం తెల్లవారు జామున ఉదయం 4.00 గంటలకు ధ్వజ స్తంభం పూజ అనంతరం భక్తులకు మేళ తాళాలతో పంచ ప్రదక్షణలు ఆచరించిన అనంతరం ధ్వజ స్తంభం పూజ చేసుకొన్న భక్తులకు, మొదట పూజ నిర్వహించి ప్రధాన అర్చకులు ఫణిహారం నరసింహ మూర్తి వారిచే ఆశిర్వచనం నిర్వహించబడుతుంది ఉదయం 4.30 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు సాయంత్రం 4.30 నుండి రాత్రి 9.30 గంటల వరకు భక్తులకు సర్వ దర్శనం ఉంటుందని కార్యనిర్వ హణాధికారి తెలిపారు ఉదయం 7 గంటలకు మొదటి బ్యాచ్ మరలా 10.30 గంటలకు 2వ బ్యాచ్ ప్రత్యేక వ్రతాలు నిర్వహించబడునని ఉదయం 8.30 గంటలకు సాధారణ వ్రతాలు నిర్వహించబడునని కార్య నిర్వహణాధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు పౌష్య పౌర్ణమి ప్రత్యేకత కారణముగా భక్తులు కోరిన కోర్కెలు వెంటనే నెరవేరు తాయి కాబట్టి భక్తులందరూ తరలి వచ్చి దర్శనం చేసుకొని సిరి సంపదలు పొందగలరని కోరుచున్నారు.

### ఏపీలో కుల గణన సీఎం జగన్ కుట్రలో భాగమే - కాల్వ శ్రీనివాసులు

ఏపీలో బీసీ కులగణన సీఎం జగన్ రాజకీయ కుట్రలో ఓ భాగమని టీడీపీ నేత కాల్వ శ్రీనివాసులు ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసమే ఈ కులగణన చేపట్టారని, రాష్ట్రంలో ఉన్న బీసీలు జగన్‌ను నమ్మి ఈ కుట్రకు బలికావొద్దని విజ్ఞప్తి చేశారు. బీసీల సంక్షేమం కోసం పాటుపడుతున్నానని చెప్పుకునే జగన్ ఇన్నాళ్లు కుల గణన అంశంలో కేంద్రం మీద ఒత్తిడి తీసుకురాకుండా ఏంచేస్తున్నాడని కాల్వ శ్రీనివాసులు ప్రశ్నించారు. కుల గణన అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావించాలని జగన్ కనీసం తన ఎంపీలకు కూడా చెప్పలేదని మండిపడ్డారు. ఈ అంశంపై ఇన్నాళ్లు ఎక్కడా మాట్లాడకుండా, ఎవరినీ ప్రశ్నించకుండా, ఉన్నట్టుండి కుల గణనను తెరపైకి తీసుకురావడం జగన్ రాజకీయ అవకాశవాదానికి ప్రబల నిదర్శనం అని కాల్వ శ్రీనివాసులు విమర్శించారు.

రాష్ట్రంలో 76 మంది బీసీ నేతల మృతికి, తప్పుడు కేసులతో వేలాది మంది బీసీలు జైలుపాలు కావడానికి జగనే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. జగన్ వంటి వ్యక్తి నుంచి బీసీ సంక్షేమం ఎలా సాధ్యమవుతుందని అన్నారు.

జన గణనతో పాటే కుల గణన కూడా చేయాలని ఇప్పటికే అనేక కమిషన్లు సిఫారసు చేశాయని, కుల గణన చేపట్టాలని చంద్రబాబు 2014లోనే కోరారని, కానీ కేంద్రం స్పందించలేదని కాల్వ శ్రీనివాసులు వెల్లడించారు. కుల గణన ఆలస్యం కావడం రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీల అభివృద్ధికి విఘాతంలా మారిందని వివరించారు.

## ప్రతీ మహిళనూ లక్షాధికారిణిని చేయాలన్నది దివంగత నేత వైయస్ఆర్ ఆశయం - అలజంగి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): : పార్వతీపురంలో పట్టణ ప్రగతి యునిట్ (మెప్మా) ఆధ్వర్యంలో నూతన మిర్చీ & మసాలా పౌడర్ తయారీ కేంద్రంను ఘనంగా ప్రారంభం చేసిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో గల ప్రతి పేద మహిళను లక్షాధికారిణిని చేయాలి అనే తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చే దిశగా తండ్రికి మించిన తనయుడిగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరిట ప్రవేశపెట్టడమే కాకుండా ప్రతి మహిళ కూడా ఆర్థిక స్వావలంబన సాధించాలనే ఆశయంతో రాష్ట్ర సీఎం వైఎస్ జగన్ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి వారి కుటుంబాన్ని వారు చక్కగా నడుపుకోవడమే కాకుండా ఈ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలనే ఉద్దేశంతో మహిళల పేరిటన అమ్మ ఒడి, వైయస్సార్ ఆసరా, వైయస్ఆర్ చేయూత, సున్నా వడ్డీ వంటి అనేక సంక్షేమ పథకాలు వారికి ఇవ్వటమే కాకుండా పురుషులతో సమానంగా చట్టసభలలో కూడా ప్రాధాన్యత ఇచ్చి రాజ్యాంగ పదవులను కల్పించి వారి జీవన స్థితిగతులను మారుస్తూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఈ క్రమంలో నేడు పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల బొగ్గుల వీధిలో పట్టణ ప్రగతి యూనిట్ మిర్చి మసాలా తయారీ కేంద్రాన్ని తన చేతుల మీదగా ప్రారంభించి మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎంతగానో ఉపయోగపడే ఇలాంటి తయారీ కేంద్రాలను స్వయం సహాయక సంఘాల ద్వారా ఏర్పాటు చేసి వారి కాళ్లపై వాళ్లు నిలబడటమే కాకుండా మరో పదిమందికి ఉపాధి కల్పించేలా చూడడమే తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని కార్యక్రమాలు పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు మహిళలను ఉద్దేశించి తెలియజేయడం జరిగినది.

ఇంకా ఎవరైనా ఔచ్ఛాహికులు ముందుకు వచ్చినట్లయితే ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఇప్పటికే మన నియోజకవర్గం పరిధిలో గల బలిజిపేట మండలం, గంగాడలో కోటి రూపాయలు దాటి అలానే చినబోగిలి మహిళా సంఘానికి 30 లక్షల రూపాయలు దాటి సబ్సిడీ రుణాన్ని మంజూరు చేయడమే కాకుండా వారి చేతి వృత్తి వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించిందని అలానే మన పట్టణ ప్రాంతంలో కూడా మహిళలు ముందుకు వచ్చి మరెన్నో తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి మీరందరూ కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా పట్టణ మెప్మా ఆధ్వర్యంలో మరో నెల రోజుల్లో మహిళా మార్ట్ సముదాయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇప్పుడు మార్కెట్లో ఉన్న డిమార్ట్ గాని రిలయన్స్ లను తలదన్నేలా ఈ మహిళ మార్ట్ ఏర్పాటు కాబోతుండడం నిజంగా స్వయం సహాయక సంఘాల మహిళలందరికీ కూడా శుభ పరిణామం అని అన్నారు. అయితే అందరి సహాయ సహకారాలు ఉంటేనే అది మరింత ముందుకు సాగుతుందని, కాబట్టి మీరందరూ కూడా కలిసికట్టుగా ముందుకు నడిపేందుకు కష్టపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, కౌన్సిలర్ సభ్యులు అర్ చిన్నం నాయుడు, బి ఆనంద్, మెప్మా ఏఓ, సీఎంఎం, సివొలు, అర్పిలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పశ్చిమలో ఎమ్మెల్యే గణబాబుకి టికెట్ ఇవ్వొద్దు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వచ్చే ఎన్నికల్లో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబుకి మరో సారి టికెట్ ఇవ్వొద్దని పలువురు టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు డాబా గార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గణబాబు మీద ఉన్న వ్యతిరేకతను వెల్లడించారు.

టీడీపీ చోడవరం పరిశీలకుడు మూర్తి యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుంది అని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్‌టిఆర్ అత్యధిక మెజారిటీతో అధికారం సాధించి, మంచి పథకాలు అమలు చేశారు. టీడీపీ హయాంలో బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రాధాన్యత ఇచ్చారు. అంగన్వాడి సిబ్బంది మీద పోలీసు దమన కాండ అమానుషం. రాష్ట్రంలో లాండ్, సాండ్, వై న్ దోపిడీ సాగుతోంది. వైసీపీ సర్కార్ 420 బ్యాచ్ ప్రజాప్రతినిధులుగా ప్రజల మీద రద్దు తున్నారు. జగన్ వై నాట్ 175 నినాదం తగ్గు ముఖం పట్టింది.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జన సేన కూటమి గెలుపు ఖాయం అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మింగేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైసీపీ దుకాణం మూత పడడం ఖాయం అన్నారు. చంద్ర బాబు నాయుడు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నట్టు గుర్తు చేశారు. అధికారులు, పోలీసులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. పోలవరం, రాజధాని పూర్తి కాలేదు అని విమర్శించారు. జన సేన రాష్ట్ర కార్యదర్శి దుర్గా ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్రంలో షర్మిల కాంగ్రెస్ లో చేరడం చంద్ర బాబు నాయుడు కి మద్దతు కోసమే అని సీఎం జగన్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ బిజినెస్ మేన్‌గా వ్యవహరిస్తున్నారు.

మద్యపాన నిషేధం గాలికి వదిలేశారు అని విమర్శించారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి పాసర్ల ప్రసాద్ మాట్లాడుతూ, పశ్చిమ నియోజక వర్గంలో ఎమ్మెల్యే గనాబాబు పార్టీ పరంగా ప్రజల సమస్యల మీద పని చేయడం లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎల్‌జి పాలిమరస్ ఘటన సమయంలో వచ్చిన చంద్ర బాబు నాయుడును రిసీవ్ చేసుకోవడానికి ఎమ్మెల్యే గనబాబు రాలేదు. వైసీపీ నేత కే కే రాజు రౌడీల ద్వారా చంద్ర బాబు మీద దాడి చేయించారు. విశాఖలో వైసీపీ భూ కబ్జాల మీద ఎమ్మెల్యే గళం విప్పడం లేదు అని మండి పడ్డారు.

ప్రతి పక్ష నేతల భవనాలు ధ్వంసం చేసినా నోరెత్తని గణబాబు మాత్రం బడా షో రూమ్ కట్టుకున్నారు అని ఎద్దేవా చేశారు.

అధిష్ఠాన వర్గం దృష్టికి అక్కడి కాపులు, యాదవులుకి దామాషా ప్రకారం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి అని కోరారు. టీడీపీ మాజీ ప్రధాన కార్యదర్శి పాండ్రంగి జయ రాజు మాట్లాడుతూ, ఎమ్మెల్యే గణబాబు కార్య కర్తలను పూర్తిగా గాలికి వదిలేశారు అని విచారం వ్యక్తం చేశారు. జగన్ పాలన నియంతృత్వం తలపిస్తోంది అని ఆరోపించారు. కొత్త వారికి అవకాశం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. చంద్ర బాబు నాయుడు అరెస్ట్ మీద ఆందోళనకు కూడా గణబాబు బయటకు రాలేదు అని విమర్శించారు.

మీడియా సమావేశంలో టిడిపి పశ్చిమ నాయకులు పెంటకోట త్రినాథ్, చిన్నా యాదవ్, సూర్య ప్రకాష్, అప్పల రాజు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికుల ఏడవ రోజు సమ్మె



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏ.పీ.పి.టి.డి. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా, విశాఖ రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో రీజనల్ మేనేజర్ ఆఫీస్ (గాంధీ విగ్రహం) వద్ద జరుగుతున్న నిరవధిక "రిలే నిరాహార దీక్ష"లలో భాగంగా 24వ తేదీన "ఏడవ రోజు" నిరాహార దీక్షను ముఖ్య అతిథిగా పాల్గొన్న జోనల్ కార్యదర్శి యం. వి.అర్.మూర్తి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కార్మిక సమస్యల పట్ల విశాఖ రీజనల్ మేనేజర్ నిర్లక్ష్య వైఖరితో ఉన్నారని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, సీనియారిటీ ప్రకారం వ్యక్తిగత కౌన్సిలింగ్ ద్వారా చార్టులు వేయడానికి నిరాకరించడం అన్యాయ మన్నారు. వెహికల్ కండిషన్ బాగా లేక ఎక్కడ పడితే అక్కడ ఆగిపోయి ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతున్నా సరైన టూల్స్, స్పేర్స్ ఇవ్వడం లేదని అన్నారు, ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం AAS ఇంక్రిమెంట్లు కలపడంలో పూర్తి వైఫల్యం చెందారని, అన్ని టెర్మినల్ వద్ద రెస్ట్ రూంలు, టాయిలెట్ సౌకర్యం కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తూ ఉండడం వల్ల మహిళలు నీరు కూడా తాగకుండా అనేక గైనిక్ సమస్యలతో సతమత మవుతున్నారని అన్నారు, కార్యక్రమంలో రాష్ట కార్యదర్శి జి.రామారావు, రీజినల్ సెక్రటరీ బి.నీలకంతం, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ కె.సి.యెచ్.బాబు, డివిజన్ కార్యదర్శి ఎ.కె.శివాజీ జోనల్ ఛైర్మన్ సూర్యం, రీజినల్ ప్రెసిడెంట్ గండి రామకృష్ణ, అన్ని డిపోల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ దీక్షా శిబిరంలో అధిక సంఖ్యలో మహిళలు, కార్మికులు కూర్చున్నారు. అదే విధంగా ఈ నిరాహార దీక్ష కార్యక్రమంలో వివిధ స్థాయి నాయకులు, డిపో నాయకులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు, మహిళలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## భీమునిపట్నంలో ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు: కోరాడ రాజబాబు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రివర్యులు యువనేత నారా లోకేష్ బాబు పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, పేషెంట్లకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి పలు సేవా కార్యక్రమాలు చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది .

ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు, జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్ని కుమారి, లక్ష్మి, నాలుగో వార్డ్ టిడిపి అధ్యక్షులు పాసి నర్సింగ రావు, ఒకటో వార్డు టిడిపి అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, ఆనందపురం మండల పార్టీ అధ్యక్షులు బొద్దాపు శ్రీనివాస, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ, సరగడ అప్పారావు, సెక్రటరీ సోడిపిల్లి నారాయణరావు, రాష్ట్ర చేనేత సాధికార కమిటీ సభ్యులు వానపల్లి సత్య, మత్స్యకార సాధికార కమిటీ సభ్యురాలు వాసుపల్లి పోలమ్మ, రాష్ట్ర శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు అంగటి రాము, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, ఆనందపురం మండల ఎక్స్ ఎంపీపీ చెన్న నర్సింగరావు, ఎంపీటీసీ బంటుపల్లి అప్పలస్వామి, తాళవలస ఎంపిటిసి కోరాడ రమణ, బుద్ధుల వెంకటేశ్వరరావు, గజ్జి రాజు, జీవీఎంసీ మూడో వార్డు నాయకులు గొల్లగాని నరేంద్ర, కనకల అప్పల నాయుడు, కొక్కిరి అప్పన్న, కాసరాపు ఎల్లాజీ, వియ్యపు పోతురాజు, సుబ్బు, గిడుతూరి శ్రీను, ఒకటో వార్డు తెలుగు యువత అధ్యక్షులు గోరే సదానంద, నియోజకవర్గ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గుండు చిన్న బాబు, వెంకటేష్, తదితర నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ అధికారులు కీలకం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఎన్నికల ప్రక్రియలో సెక్టారు అధికారుల విధులు కీలకమని జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సెక్టారు అధికారులు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు మాట్లాడుతూ సెక్టారు అధికారులు ఎన్నికల ప్రక్రియలో కీలకంగా వ్యవహరిస్తారని, వారు చేయవలసిన విధుల గురించి పూర్తి అవగాహన కలిగిఉండాలని తెలిపారు. శిక్షణా సమయంలోనే సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధులలో నిర్లక్షం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఎన్నికల కమిషను నియమ, నిబంధనలను పూర్తిగా పాటించాలని తెలిపారు. పోలింగు కేంద్రాలలో కరెంటు, మరుగుదొడ్లు, నీరు, ర్యాంపు నిర్మాణం తదితర మౌలిక సదుపాయలు గూర్చి ముందుగా తనిఖీ చేసుకోవాలని, ప్రతి పోలింగు కేంద్రంలోను మౌలిక సదుపాయాలు ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. లోకసభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించనున్నందున సిబ్బంది జాగరూకతతో వ్యవహరించాలని తెలిపారు. ఓటింగు యంత్రాలు పనితీరు, ఎన్నికల సమయంలో సాంకేతిక సమస్యలు గల పరికరాలు మార్పు చేయుటకు గల నిబంధనలు, ఓటింగు ప్రక్రియ, పోలింగు మెటీరియల్ పంపిణీ, పోలింగు అనంతరం మెటీరియల్ తిరిగి తీసుకొనేటప్పుడు పాటించవలసిన నిబంధనలు గూర్చి పూర్తి శిక్షణ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, కె.కె.ఆర్.సి. ఎస్.డి.సి. జి.కేశవనాయుడు, సెక్టారు అధికారులు పాల్గొన్నారు.

## జననేత సమావేశానికి ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 27వ తేదీ శనివారం భీమిలి నియోజకవర్గం సంగివలసలో నిర్వహించబోయే ఉత్తరాంధ్ర జిల్లాల సమావేశానికి ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలిస్తున్నారు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు.

సమావేశం ఏర్పాట్లు ఏ విధంగా నిర్వహించాలి, రాకపోకలకు అంతరాయం కలగకుండా అతిథుల వాహనాలకు ఎలా స్థలం కేటాయించాలో, సభా ప్రాంగణంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు ఎలా చేయాలి వంటి పలు విషయాలపై అవంతి గత రోజుల్లో దిశా నిర్దేశం చేయడం జరిగింది.

భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన డి.రమేష్ సమావేశ ప్రధాన సభా ప్రాంగణం మొదలుకొని ముఖ్యమంత్రి సభా ప్రాంగణానికి రావడానికి అనుకూల మార్గంతో పాటు ట్రాఫిక్ విధానాలు, వాహనాలు నిలుపు ప్రాంతాలు, ఇలా ప్రతీ ఒక్క విషయం పై అవంతి క్షుణ్ణంగా వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం అవంతి వైసిపి శ్రేణులతో మాట్లాడుతూ, ఇది అత్యంత ప్రాముఖ్యతతో కూడిన సమావేశం. 175 నియోజక వర్గాల్లో మొట్టమొదటిగా మన భీమిలికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యత తో కూడిన గౌరవం కనుక మన మంతా బాధ్యతతో ప్రతీ విషయాన్ని సమైక్యతగా పని చేసి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.

# కమల్ జీ బైద్‌కు అరుదైన పురస్కారం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సాహిత్య, సామాజిక, సాంస్కృతిక మరియు స్వయం సహాయక బృందం రాజ్ రచన కళ మరియు సాహిత్య పరిషత్ రాయ్‌పూర్, 22 జనవరి 2024న రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ శుభ సందర్భంగా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి సహా 408 మంది వ్యక్తులను మరియు 67 సంస్థలను సత్కరించారు. కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రి, రాఘవ సమ్మాన్ 2024తో సత్కరించారు. ఈ సందర్భంగా మండలి అధ్యక్షుడు రామ్ నారాయణ్ సాహు "రాజ్" మాట్లాడుతూ ఈరోజు రామమందిర శంకుస్థాపనతో రామభక్తులందరి కోరికలు నెరవేరాయని, ప్రతి సంవత్సరం జనవరి 22న మరో దీపావళి జరుపుకుంటామని తెలిపారు. ఈ రోజు, రామమందిర ప్రాణ ప్రతిష్ట




శుభ సందర్భంగా, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రి సహా 67 సంస్థలను మరియు 67 సంస్థలను గౌరవించడం గర్వంగా భావిస్తున్నాము.

ఈ గౌరవప్రదమైన జాబితాలో అమెరికాకు చెందిన ఒక రామభక్తుడు కూడా ఉన్నాడు. కెనడా నుండి ఒక రామభక్తుడు మరియు ఒక సంస్థ ఉంది. నేపాల్ నుండి ఒక రామభక్తుడు మరియు ఒక సంస్థ ఉంది.

ఇంతకు ముందు కూడా, కౌన్సిల్ అనేక శుభ సందర్భాలు మరియు పర్యావరణం, బేటీ బచావో-బేటీ పఢావో, సేవ్ బర్డ్స్, సేవ్ ఎర్త్ మరియు అనేక సార్లు మంచి పని చేస్తున్న వ్యక్తులను సత్కరించింది. దీంతో నేడు కౌన్సిల్ గుర్తింపు అంతర్జాతీయ స్థాయికి చేరింది.

విశాఖపట్నంకు చెందిన కమల్ జీ బైద్‌కు 'అంకిత భక్తుడు' అనే బిరుదును, 'రాఘవ సమ్మాన్ 2024' పురస్కారాన్ని అందించిన సందర్భంగా ఆయనను నగరంలోని పలువురు ప్రముఖులు, ఆత్మీయులు, స్నేహితులు అభినందించారు.

# ఆసియా ఖండంలో పొడవైన సొరంగాలతో రికార్డ్



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** ఏపీకి మరో అరుదైన ఘనత దక్కింది. ఆసియా ఖండంలో అత్యంత పొడవైన సొరంగం పూర్తయ్యింది. వెలిగొండ ప్రాజెక్ట్ కల సాకారం చేస్తూ రెండో సొరంగం తవ్వకం పనులు పూర్తయ్యాయని మేఘా సంస్థ తెలిపింది. పెద్దదోర్నాల మండలంలో చేపట్టిన పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణంలో మొదటి సొరంగం తవ్వకం పనులు గతంలో పూర్తవ్వగా, రెండోది కూడా ఇప్పుడు పూర్తయ్యింది. 2019, మే 30 నాటికి మిగిలిపోయిన 7.698 కిలోమీటర్ల తవ్వకం పనులు మంగళవారం పూర్తి చేసినట్టు ఇంజినీర్లు ప్రకటించారు. ఇక, మొదటి సొరంగాన్ని 2021, జనవరి 13న పూర్తి చేయగా, రెండో టన్నెల్ పనులు పూర్తి కావడంతో ఆసియా ఖండంలో అత్యంత పొడవైన సొరంగాలను పూర్తి చేసిన ఘనత దక్కింది.

**దుర్భిక్ష ప్రాంత రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న వైనం**

శ్రీశైలం నుంచి సొరంగాల ద్వారా నల్లమల సాగర్‌కు నీటిని తరలించడానికి ఫీడర్ ఛానల్ ఇప్పటికే పూర్తైంది. వెలిగొండలో అంతర్భాగమైన నల్లమల సాగర్ రిజర్వాయర్ వైఎస్ హయాంలోనే పూర్తైంది. శ్రీశైలానికి కృష్ణా వరద జలాలు చేరగానే నల్లమల సాగర్‌కు తరలించేందుకు రంగం సిద్ధమైంది. ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీ అమలు దిశగా సీఎం జగన్ చర్యలు చేపట్టడంతో ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో దుర్భిక్ష ప్రాంతాల్లోని 4.47 లక్షల ఎకరాలు సాగునీటి సరఫరాకు మార్గం సుగమమైంది. ఆ మూడు జిల్లాల్లోని 30 మండలాల్లో 15.25 లక్షల మంది తాగునీటి సమస్యకు వైయస్ఆర్‌సీపీ శాశ్వత పరిష్కారం చూపగలిగింది.

# ఆడపిల్లలకు చదువుతో పాటు భద్రత ముఖ్యం




**విజయనగరం:** ఆడపిల్లలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా వ్యవరించే వారి గురించి తల్లి దండ్రులకు తెలియజేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. చదువుతో పాటు ఆడపిల్లల భద్రత కూడా ముఖ్యమని పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కేసలి అప్పారావు మాట్లాడుతూ ఆడపిల్లలు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, దానిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు పాటించాలని, తల్లి దండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువుకునే వయసులో సెల్ ఫోన్ వినియోగం అవసరం లేదని అన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలల స్థాయిలో అన్ని వసతులను కల్పిస్తూ విద్యను అందిస్తోందని, ఈ అవకాశాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆడ పిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, సేఫ్ గా ఉండడానికి తగు జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు.

మహిళల, బాలల పరిరక్షణ కమిటీ ఛైర్పర్సన్ డా. హిమ బిందు మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని, చదువుకునే వయసులో పెళ్లి ప్రస్తావన మంచిది కాదని అన్నారు. ఆడపిల్లకు తనపై తనకు నియంత్రణ లేని నాడు ఎన్ని చట్టాలు తెచ్చినా ఫలితం ఉండదని అన్నారు. 20 ఏళ్ళ లోపల గర్భం ధరిస్తే కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బాలికల సంక్షేమం కోసం జాతీయ బాలికల దినోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించారు. జి.సి.డి.ఓ, డిప్యూటీ డి.ఈ.ఓ, ఐ.సి.డి.ఎస్ పి.డి శాంత కుమారి, స్వచంద సంస్థల ప్రతినిధులు, సి.డి.పి.ఓలు, చదలవాడ ప్రసాద రావు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు.

# అతి తక్కువ ఫీజుతో కంప్యూటర్ శిక్షణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కంప్యూటర్ శిక్షణ పై ఆసక్తి ఉన్న ప్రతీ విద్యార్థికీ అతి తక్కువ ఫీజుతో కంప్యూటర్ శిక్షణ అందజేసే లక్ష్యంతో పిక్సెల్ టెక్నాలజీస్ (ద్వారకానగర్) ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని ఆర్మీ మాజీ అధికారి ఏ.కే.సుబ్బారావు కోరారు. ఈ మేరకు డాబా గార్డెన్స్ వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో స్కిల్ ఎంహాన్స్ మెంట్ ప్రోగ్రాం (సెప్) కార్యక్రమం ప్రారంభించారు. ఆయన డాబా గార్డెన్స్ వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్‌లో బుధ వారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తాను ఆర్మీలో 32 ఏళ్లు పని చేశాను అని గుర్తు చేశారు. ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందింది అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సామర్థ్యం వున్న వారే ఉపాధి పొందుతున్నారు అన్నారు.




సాఫ్ట్ స్కిల్స్ ఎంతయినా అవసరం అన్నారు. యువత నైపుణ్యం పెంచుకోవాలి అన్నారు. యువత ఈ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పిక్సెల్ వైండ్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ మాట్లాడుతూ, ఉచిత కోర్సులకు సుబ్బారావు స్పాన్సర్ గా వ్యవహరించారు అని ధన్యవాదాలు తెలిపారు. తమ సంస్థను ద్వారకా నగర్ కలానికేతన్ ఎదురుగా జీ కే టవర్స్‌లో 2017 లో ప్రారంభించాము. అలాగే, ఎన్ ఎ డి కొత్త రోడ్డు చర్చి వద్ద బ్రాంచ్ వుంది అన్నారు. పలు కళాశాలల యాయమాన్యం, విద్యార్థులతో చర్చించాను అని గుర్తు చేశారు. అధిక శాతం విద్యార్థులకు డిగ్రీలు ఉన్నా సరే సాంకేతిక అర్హతలు లేని కారణంగా ఉపాధి పొందలేక పోతున్నారు అన్నారు. తమ సంస్థ కొన్ని కంపెనీలతో వున్న ఎం వో యు ద్వారా విద్యార్థులకు ఉపాధి కల్పిస్తామని చెప్పారు.

డిజిటల్ మార్కెటింగ్, స్టాక్ డెవెలప్ మెంట్ వంటి కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. పదవ తరగతి పాసైన వారికి మూడు నెలలు వ్యవధిలో ఉచిత శిక్షణ ఇస్తున్నాము అన్నారు. ఐటీ సెజ్ లో గల పెద్ద కంపెనీలతో ఎం ఓ యు కుదుర్చుకున్నాము అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మీడియా సమావేశంలో సంస్థ ఎం.డి. రిషిక, సిబ్బంది క్రిస్టోఫర్, రమేష్ పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు సి. విష్ణు చరణ్ అన్నారు. బుధవారం స్థానిక గిరిమిత్ర భవనంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీడిఎ పిఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడటం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం 5వ స్థానంలో ఉందన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే పారిశ్రామికవేత్తలు పెరగాలన్నారు. పరిశ్రమ పెట్టాలంటే మూలధనం అవసరమని, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి భారత ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. ఉద్యోగ ఉపాధి అవకాశం కలగాలంటే ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిఓ సూచించారు. ఈరోజు వేల, లక్షల కోట్లు సంపాదించిన పారిశ్రామికవేత్తలు కూడా వ్యాపార ప్రారంభంలో అతి స్వల్ప పెట్టుబడితో కష్టపడి పని చేసి అభివృద్ధి చెందిన వారేనన్నారు. దేశాభివృద్ధిలో పాటు వ్యవసాయంతో పాటు సూక్ష్మ,మధ్య తరహా పారిశ్రామికవేత్తలు




కూడా ముఖ్యమేనని పేర్కొన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకుని ప్రతీ ఒక్కరు పారిశ్రామికవేత్తలు కావాలని పిలుపునిచ్చారు. అర్హత కలిగిన వారికి భారత ప్రభుత్వం మొదటి విడతగా 5 శాతం వడ్డీతో లక్ష రూపాయలు బ్యాంక్ ద్వారా రుణాన్ని అందజేస్తుందని తెలిపారు.తీసుకున్న రుణాన్ని 18 వాయిదాలలో తిరిగి బ్యాంక్ లకు చెల్లించాలని, రెండవ విడతగా 2 లక్షల రుణాన్ని అందిస్తుందని వివరించారు.

పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కరుణాకర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం పనిచేస్తుందన్నారు. 18 రకాల చేతి పనివారు ఉన్నారని వారికి ప్రభుత్వం 15 వేల రూపాయల విలువైన పనిముట్లను ఉచితంగా అందిస్తుందని తెలిపారు.

జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ మాట్లాడుతూ అర్హులందరికీ భారత ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆర్థిక సాయం కూడా అందించి, పారిశ్రామికవేత్తలుగా ఎదగాడానికి తోడ్పాడుతుందన్నారు. జిల్లాలో అర్హత ఉండి ఆర్థికంగా వెనకబడిన వారు సత్వరం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మన్యం జిల్లాను మాన్యం జిల్లాగా తీర్చిదిద్దాల్సిన భాద్యత జిల్లాలోని ఔత్సాహికవేత్తలకు ఉందన్నారు.

గ్రామీణాభివృద్ధి సంస్థ సహాయ పథక సంచాలకులు సత్యం నాయుడు మాట్లాడుతూ చేతి వృత్తుల వారిని ప్రోత్సహించేలా ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి సాయి కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సీతంపేట, గుమ్మ లక్ష్మీ పురం, సాలూరు, పార్వతీపురంలలో నాలుగు నైపుణ్యాభివృద్ధి శిక్షణా సంస్థలు ఉన్నాయని తెలిపారు.అక్కడ శిక్షణ తీసుకునే వారికీ ఉచితం వసతి భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి ఎంపికైన వారికి 5 నుండి 7రోజులు శిక్షణా తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. ప్రోత్సాహకంగా రోజుకి రూ:500 భారత ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలోసిఎస్ సి ప్రసిడెంట్ పి. నాగ కుమార్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎంపీ సత్యవతి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాలో ప్రజల భద్రత కోసం పోలీసు వారి చొరవతో స్థానిక ఎంపీ బీశెట్టి వెంకటసత్యవతి జిల్లా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు ఎం.పీ.ల్యాండ్స్ నిధులు కేటాయించగా, జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి మంజూరు చేసి, ఏపీ సమగ్ర శిక్ష విభాగం ద్వారా పర్యవేక్షించి ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది. మంగళవారం సాయంత్రం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలను అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు సత్యవతి ప్రారంభించారు . కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ పాల్గొన్నారు..ఈ ప్రాజెక్టులో భాగంగా అనకాపల్లి జిల్లా కేంద్రంలో 17 ముఖ్య కూడళ్లలో 40 కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ 40 కెమెరాలకు సంబంధించిన లైవ్ డేటాను అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ నందు నిరంతరం పర్యవేక్షించే ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా సదరు డేటాను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న పోలీస్ కంట్రోల్ రూమ్‌లో కూడా నిరంతరం పర్యవేక్షించుటకు ఏర్పాటు చేయడం జరిగింది.



అనకాపల్లి జిల్లాలో ప్రజల భద్రత కోసం ఇప్పటివరకు 334 మ్యాట్రిక్స్ కెమెరాలు ప్రతి మండలంలో ప్రభుత్వం వారిచే ఏర్పాటు చేయబడి నవి. ఇవి కాకుండా జిల్లా పోలీసు వారి చొరవతో 463 సీసీ కెమెరాలు, అనకాపల్లి జిల్లాలోని అన్ని మండలాలలో వివిధ సంస్థల సహకారంతో ఏర్పాటు చేయబడినవి.

ప్రజల భద్రత కోసం ఏర్పాటుచేసిన ఈ సీసీ కెమెరాల ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు, చోరీలను నియంత్రించేందుకు, ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించేందుకు మరింత సమర్థవంతంగా నేరాలను అరికట్టేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి.

ప్రజలు కూడా సీసీ కెమెరాల వల్ల జరిగే ప్రయోజనాలను, వాటి అవసరాలను గుర్తించి వ్యాపార సంస్థలు, గృహ సముదాయాలు మరియు వీధులలో ఏర్పాటు చేసుకోగలరు.పోలీస్ డిపార్ట్మెంట్ ప్రవేశపెట్టిన లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం సేవలను కూడా ప్రజలు వినియోగించుకుని, నేర నియంత్రణలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయడమైనది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శ్రీ బి.విజయభాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పి వి.సుబ్బరాజు తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణాలకు ధీటుగా పల్లె సీమల అభివృద్ధి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గ్రామాల్లో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అత్యున్నత సేవలతోపాటు పశువులకు మెరుగైన వైద్య సేవ అందిస్తున్నామని,వైయస్సార్ హెల్త్ క్లినిక్ ద్వారా గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య అందిస్తున్నామని, అదే విధంగా స్థానికంగా వైద్య సేవలు అందించే సిబ్బంది ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వ్యాధి గ్రాస్తులకు నిబద్ధతతో సేవలు అందించాలని, అరోగ్య కేంద్రానికి పరిమితం కాకుండా గ్రామంలో పర్యటించి మెరుగైన అరోగ్య గ్రామాన్ని రూపు దిద్దేందుకు పాటు పడాలని వైద్యాధికారులకు మంత్రి సూచన చేశారు. అస్తవ్యస్తమైన రోడ్లను మంత్రి చొరవతో ప్రజలకు ప్రయోజనకరంగా రూపుదిద్దుకుందని, గ్రామాల్లో అంతర్గత రోడ్ల ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రీ సత్యం, ఎంపిపి కీలపర్తి రాజేశ్వరీ, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు పాల్గొన్నారు.

మారేపల్లి గ్రామంలో 23.94 లక్షల రూపాయల నిధులలో నూతనంగా నిర్మించిన గ్రామ వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని, కలిగొట్ల గ్రామంలో 20.80 లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హాస్పటల్ (క్లినిక్ హెల్త్ సెంటర్)ను, కలిగొట్ల గ్రామంలో 17.50 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాన్ని కలిగిట్ల అర్జునగిరి రోడ్డు నుండి బండారు పాలెం కు 87 లక్షలతో 1.51 కిలోమీటర్ల మేర నిర్మించిన తారు రోడ్డును కలిగొట్ల గ్రామంలో దిబ్బగరువు నుండి కొటకలసత్యం కల్లం వరకు 27.50 లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు.

# రామ నారాయణంకు అరుదైన గౌరవం

**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామ నారాయణంకు అరుదైన గౌరవం లభించింది. .అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా అయోధ్యను దర్శించవలసిందిగా అయోధ్య ట్రస్ట్ నుంచి రెండు పాసులు వచ్చాయి .ఆ పాసులతో ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం నాగేశ్వరరావు , నారాయణం మురళి అయోధ్యకు వెళ్లి బాల రాముని దర్శించుకున్నారు . అక్కడ జరిగిన హోమంలో కూడా పాల్గొన్నారు. వారితోపాటు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రామభద్రాచార్యులు కూడా ఉన్నారు.



## శంబర జాతరలో ఆరోగ్య రీత్యా ఎటువంటి ఇబ్బందులు కలుగరాదు



**పార్వతీపురం/మక్కువ, (విశాఖ సమాచారమ్):** శంబర జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు మంగళవారం పరిశీలించారు. ఏ విధమైన ఆరోగ్య సమస్యలతో ఉన్నవారు శిబిరం వద్ద వైద్య సేవలు వినియోగించుకుంటున్నారు,వారికి అందజేసిన చికిత్స వివరాలు ఒపి నిర్వహణ రికార్డులో పరిశీలించారు. అక్కడ మందులను తనిఖీ చేశారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో ఏ విధమైన వైద్య సేవలు అందుబాటులో ఉంచారు వాటి వివరాలపై వైద్యాదికారిని అడిగి తెలుసుకున్నారు. షిఫ్ట్ లు వారీగా వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు. జనసమూహం ఎక్కువగా ఉన్నందున వైద్య సేవలు అందజేయడంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. 104 వాహనం అందులో మందులు, పరికరాలు పరిశీలించారు. అనంతరం శంబర పిహెచ్సి తనిఖీ చేసారు.ల్యాబ్ పరీక్షల రికార్డులో జ్వరాలు నమోదు వివరాలు,నివేదికలు పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ పిఎల్. రఘు కుమార్, ఎంవి. కిరణ్ కుమార్, ఏఎమ్ఓ సూర్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి ఎం.ఈశ్వరరావు,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జనగణన వాలంటీర్లతో చేయించడం తగదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అధికార పార్టీ బీసీలకు అన్ని విధాల అన్యాయం చేస్తుందని ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులువిల్లూరిపైడారావురాష్ట్రప్రభుత్వంపై. ధ్వజమెత్తారు.ఈ ప్రభుత్వంలో బీసీలకు అన్ని రంగాలలో అన్యాయమే జరిగిందని ఒరిగిందేమీ లేదన్నారు. ప్రభుత్వ ప్రకటనలు తప్పితే బీసీలకు చేసింది ఏమీ లేదని పైడారావు అన్నారు.

బిసి కులగణన చేస్తామని ప్రకటనలు ఇచ్చి ఇప్పుడు వాలంటీర్లతో అన్ని కులాల లెక్కలు చేస్తున్నారని వాలంటీర్లు ఏ అర్హత ఉందని ఎన్నికల ముందు వారిని ఇంటింటికి పంపించి కుల గణన చేయుస్తున్నారని ఏ విధంగా కులాలను గుర్తిస్తున్నారని బహిరంగంగా ప్రజలకు తెలియ జేయాలని జిల్లా కలెక్టర్ ని పైడారావు కోరారు.

ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు చేస్తున్న అన్యాయాన్ని బీసీ ప్రజలు తెలుసుకున్నారని దానికి ప్రతిఫలం ఏమిటో ఈ ప్రభుత్వానికి ఎన్నికలలో తెలియజేస్తారని పైడారావు అన్నారు.

బీసీలకు జనగణన చేస్తానని మోసపూరిత ప్రకటనలు చేసి న్యాయం చేయబోగా అన్యాయం చేస్తుందని పైడారావు అన్నారు.

అనకాపల్లి జిల్లా కలెక్టర్ సమావేశంలో జనగణన లెక్కలు ప్రభుత్వ ఉద్యోగులతో చేయించాలని, వాలంటరీ వ్యవస్థతో చేయించవద్దని బీసీ సంఘాలన్నీ కలెక్టర్ కి విన్నవించడం జరిగిందని దానిపై అనకాపల్లి జిల్లా కలెక్టర్ వాలంటీర్లు తోచేయించమని హామీ ఇచ్చి ఇప్పుడు ఎన్నికల ముందు వాలంటీర్లను ఇంటింటికి పంపించడం ఏంటని పైడారావు ప్రశ్నించారు.

జిల్లా కలెక్టర్ వెంటనే జనగణన విధుల నుండి వాలంటరీ తప్పించిబి చట్టబద్ధంగా బిసి లెక్కల తేల్చాలని పైడారావు డిమాండ్ చేశారు.

## ప్రముఖ పారిశ్రామిక వేత్త నివాసం వద్ద ఘనంగా శ్రీ లలితా త్రిపుర సుందరి అమ్మవారి పూజలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక నర్సింగరావు పేట, ఎం.వి.ఆర్ నివాస వద్ద, ముందుగా వినాయకుని పూజ మొదలుపెట్టి మహాలక్ష్మి మహాకాళి మహా సరస్వతి, లలిత త్రిపుర సుందరి సర్వదేవత ప్రీత్యాథ్యం, లక్ష కుంకుమ పూజా కార్యక్రమం, ముత్యాల వెంకటేశ్వరరావు-సూర్య కుమారి ,కుమారుడు రాజేష్ -రమ్య దంపతులు దంపతులు చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ పూజ కార్యక్రమంలో ముత్యాల సతీష్ పాల్గొన్నారు ఈకార్యక్రమంలో,వేద పండితులు మరియు,అధిక సంఖ్య మహిళలు పాల్గొన్నారు, ఎంవీఆర్ యువసేన సభ్యులు సంజుటీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏ.కోడూరు పోలీస్ స్టేషన్ లో హోంగార్డు గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంతో మృతి చెందిన బి.సురేష్ హెచ్.జి. నెం.431, ఆయన భార్య షర్మిలదీపిక కు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్ .3,93,340 రూపాయల నగదు చెక్ మరియు రూ.41,560- ఇతర నగదు చెక్ లను కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ వారు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించిన లేదా పదవీ విరమణ పొందిన వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్ ను ఆర్థిక సహాయంగా అందచేస్తారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి బి.శారద, జూనియర్ అసిస్టెంట్ ఎం.వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రత్నాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ సూరిబాబు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని కూండ్రం గ్రామ సర్పంచ్ నందారపు సూరిబాబు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దాడి రత్నాకర్ ని బుధవారం స్థానిక రింగురోడ్డు లక్ష్మీనారాయణనగర్‌లో గల డీవీఆర్ క్యాంపు కార్యాయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రత్నాకర్ ని శాలువాతో సూరిబాబు సత్కరించారు. కార్యక్రమంలో బొడ్డపాటి చిన్న రాజారావు వారాది శ్రీను, పచ్చికోరు నర్సింగరావు, మాజీ ఉప సర్పంచ్, గనిశెట్టి అప్పలనాయుడు, పాల సంఘం మాజీ అధ్యక్షులు శానాపతి రామారావు తోపాటు బొడ్డపాటి చినరాజారావు తదితరలు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లు పరిశీలన



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు బుధవారం మండలంలో పలు పాఠశాలలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లను స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ పరిశీలించారు. తాజాగా బుధవారం మండలంలో పెదబోదుగల్లం హైస్కూలు ను పరిశీలించి హెచ్.ఎమ్. సత్యనారాయణ కు సూచనలను అందజేశారు. విద్యుత్ ,సదుపాయం, మరియు పోలింగ్ బూత్ వద్ద ర్యాంప్ సౌకర్యం, చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ బూత్ ల వద్ద అన్ని సదుపాయాలు ఉన్నాయోలేవో ప్రధానోపాధ్యాయులు పరిశీలించి ఏవైనా లోపాలుంటే సంబంధిత అధికారుల దృష్టి కి తీసుకురావాలన్నారు. ఈయన వెంట సి.ఆర్.పి. డి.అప్పారావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని హక్కులతో రిజిస్ట్రేషన్ చేసి టిడ్కో గృహాలను అందజేస్తున్న జగనన్న ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, పూర్తి హక్కులతో రిజిస్ట్రేషన్ చేసి, లబ్ధిదారులకు అంద జేస్తోందని 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత పేర్కొన్నారు. జీవీఎంసీ అనకాపల్లి జోన్ 82 వ వార్డు 3, 4 సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులకు బుధవారం టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యనారాయణపురం పంచాయతీలో నిర్మించిన గ్రహాలకు రహదారులు, కాలువలు, వీధి దీపాలు, సురక్షిత తాగునీరు తదితర అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అన్ని హక్కులతో రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్నామన్నారు. ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలక సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లు త్రినాథ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చవితిన నూకరాజు, చింతా రాంజీ, సింగంపల్లి నాగరాజు, ఈతలపాక మంగరాజు, కోన ఉమ, డొంక సత్తిబాబు, లబ్ధిదారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడపడుచులకు ఇచ్చిన వై.యస్.అర్ ఆసరా పథకం హామీని పూర్తి చేసిన ఏకైక ప్రభుత్వం




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం వైయస్ జగన్మోహన్రెడ్డి చేతులు మీదుగా నేడు ఉరవకొండ నియోజకవర్గంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో వై.యస్.అర్ ఆసరా పథకం చివరి 4వ విడత ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గల స్వయం సహాయక సంఘాల అక్కా చెల్లెమ్మలు ఖాతాల్లో 6394.83 కోట్ల రూపాయలు నేరుగా జమ, గతంలో చెప్పిన విధంగా 4వ విడత కలుపుకుని మొత్తంగా ఈ నాలుగేళ్ల కాలంలో 78,94,169 లక్షల మంది అక్కాచెళ్ళమ్మల ఖాతాల్లో 25,571/- కోట్ల రూపాయలు జమ చేసి దేశ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రికి సాధ్యం కాని రీతిలో చేసి చూపిన గొప్ప నాయకులు సీఎం వైయస్ జగన్పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వై.యస్.అర్ ఆసరా పథకం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు , జిల్లా కలెక్టర్ నిసాంత్ కుమార్ల చేతులు మీదుగా మన్యం జిల్లాలో గల 16,669 స్వయం సహాయక సంఘాలకు 94.33 కోట్ల రూపాయల నమూనా చెక్కును అక్కాచెళ్ళమ్మలకి అందుచేత. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

**విజయనగరం:** విజయనగరం మరియు పార్వతీపురం మన్యం ఉమ్మడి జిల్లాలలో 09-03-2024 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని, గౌ శ్రీ బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి గారు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో బ్యాంకులకు సంబంధించిన కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, సెక్షన్ 138 ఎన్ఐ ఏక్ట్‌కు సంబంధించిన కేసులు, ఎక్సైజ్ కేసులు, మోటార్ ప్రమాద భీమా.

కేసులు, కుటుంబ వివాదాలు, కార్మిక సంబంధిత కేసులు, విద్యుత్, నీటి పన్నుకు సంబంధించిన కేసులు, భూ సేకరణకు సంబంధించిన కేసులను పరిష్కరించుకోవచ్చని సూచించారు. పూల్‌బాగ్ కాలనీ హనుమన్ నగర్‌లోని ఎంఆర్‌విఆర్‌జిఆర్‌పిజి బాయ్స్ హాస్టర్ ప్రాంగణంలోని నూతన కోర్టు భవనంలో తేదీ 09-03-2024 (రెండవ శనివారం ), ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి గారు కోరిరి ఈ కార్యక్రమం లా గౌ శ్రీమతి బి. హెచ్. వి. లక్ష్మి కుమారి, సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, విజయనగరం పాల్గొన్నారు.

# నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం




ఇది 2011 జనవరి 25 నుండి కమిషన్ ఫౌండేషన్ రోజును గుర్తించడానికి ప్రారంభమైంది. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అధ్యక్షతన జరిగిన భారత కేంద్ర మంత్రిమండలి సమావేశంలో ఈ చట్టం అమలుకు ఆమోదం లభించిందని అప్పటి సమాచార, ప్రసార శాఖ మంత్రి అంబికా సోనీ తెలిపారు. 18 సంవత్సరాల వయసున్న కొత్త ఓటర్లు, ఎన్నికల రికార్డుల్లో పాల్గొనడానికి తక్కువ ఆసక్తిని చూపిస్తున్నారని, వారి నమోదు స్థాయి కొన్ని సందర్భాల్లో 20 నుంచి 25 శాతానికి తగ్గిపోవడంతో సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు, దేశవ్యాప్తంగా 8.5 లక్షల పోలింగ్ కేంద్రంలో ప్రతి సంవత్సరం జనవరి 1 నాటికి 18 ఏళ్ల వయస్సు వచ్చే అర్హతగల అన్ని ఓటర్లు గుర్తించడానికి తీవ్ర ప్రయత్నాలు చేపట్టాలని భారత ఎన్నికల కమిషను నిర్ణయించింది.

ఇటువంటి అర్హత కలిగిన ఓటర్లు సమయానికి నమోదు చేసి ప్రతి సంవత్సరం జనవరి 25న వారి ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డు అందచెయ్యాలని, ఈ చొరవ యువతకి సాధికారత, వారి బాధ్యతలను నిర్వర్తించటానికి స్ఫూర్తినిస్తుందని ఆమె చెప్పారు.

**యువతకు స్ఫూర్తి**

ప్రజాస్వామ్యం, ఎన్నికలపై యువతీ, యువకుల్లో ఆసక్తిని పెంచేందుకు... 18 ఏళ్లు దాటిన వారిని ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు ఏటా జనవరి 25న జరుపుకుంటున్నదే జాతీయ ఓటర్ల దినోత్సవం. ఈ రోజున ఓటు ఎందుకు వెయ్యాలి? దాని గొప్పదనం ఏంటి? ఓటు వెయ్యకపోతే కొంపలు ఎందుకు మునుగుతాయి అనే అంశాలపై ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తాయి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థలు.

**ఓటు వెయ్యకపోతే ఏమవుతుంది?**

అవినీతి, కుళ్లు రాజకీయాలను చూసే యువతకు ఓటు పట్ల ఆసక్తి తగ్గుతోంది. "నేను ఒక్కణ్ని ఓటు వెయ్యకపోతే ఏమవుతుంది... ఏం కాదులే" అని చాలా మంది భావిస్తున్నారు. నీటి చుక్కలన్నీ కలిస్తేనే సముద్రం కదా.. అలాగే అందరూ ఓటు వేసినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది. అంతేకాదు.. ఓటు వేస్తే అదో కిక్కు. ప్రభుత్వాన్ని ధైర్యంగా ప్రశ్నించగలం. నడిరోడ్డున నిలబెట్టి నిలదియ్యగలం. కాబట్టే ఛాన్స్ దొరికినప్పుడల్లా ఓటు వేసేయాలి. ప్రజాస్వామ్య వ్యతిరేకులకు చుక్కలు చూపించాలి.

**అలా పుట్టింది ఈ రోజు:**

జనవరి 25 అనేది కేంద్ర ఎన్నికల సంఘం (Election Commission of India (ECI) స్థాపించిన రోజు. 1950 జనవరి 25న దాన్ని స్థాపించారు. దాన్ని గుర్తుచేసుకుంటూ... 2011లో తొలిసారి జాతీయ ఓటర్ల దినోత్సవం జరిపారు. అలా ఇది మొదలైంది. ఈసీఐ సొంతంగా నిర్ణయాలు తీసుకుంటూ... కేంద్ర న్యాయ శాఖ అధ్వర్యంలో పనిచేస్తుంది. దేశంలో ఎన్నికల్ని చక్కగా జరిపేలా చెయ్యడం ఈ సంస్థ బాధ్యత.

**ఈ సంవత్సరం థీమ్ ఏంటి?**

"ఓటర్లలో సాధికారతను పెంచడం, అప్రమత్తత కలిగించడం, రక్షణ కల్పించడం, సమాచార ప్రసారం కలిగించడం" అనే థీమ్ తో గత సంవత్సరం మనం జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకున్నాం. ఈసారి పంచ్ ఉండే థీమ్ "బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత" ('Electoral Literacy for stronger Democracy') సెట్ చేశారు.

**గొప్పగొప్ప ప్రముఖులు చెప్పిన సూక్తులు**

ప్రతి ఎన్నికలనూ ప్రజలే నిర్ణయిస్తారు. వారేంటో చూపిస్తారు" - **లారీ జే సబాటో**

"ఓటు వెయ్యడం అనేది నీ హక్కు. అది లేనప్పుడు మిగతా వాటికి అర్థమే లేదు. ఇది ప్రజలకు తమ గమ్యాలపై కంట్రోల్ ని ఇస్తుంది" - **లిండన్ బి జాన్సన్**

"వెయ్యాలా, వద్దా అని ఆలోచించొద్దు... అవి ఎన్నికలు" - **రాబర్ట్ ఫ్రోస్ట్**

"నువ్వు ఓటు వెయ్యకపోతే... నువ్వు లెక్కలోకి రావు" - **నాన్సీ పెలోసీ**

"ప్రజాస్వామ్యానికీ, నియంతృత్వానికీ తేడా ఉంది. ప్రజాస్వామ్యంలో నువ్వు ముందు ఓటు వేస్తావు. తర్వాత ఆదేశాలు పాటిస్తావు. నియంతృత్వంలో ఓటు ఉండదు" - **చార్లెస్ బుకోవ్ స్కీ**

"మార్పు కోరుకుంటే సరిపోదు. నువ్వు వెళ్లి ఓటు వేసి ఆ మార్పును చూడాలి" - **టేలర్ స్విఫ్ట్**

"ఓటు వెయ్యకపోవడం అంటే పోరాటం కాదు... లొంగిపోవడమే" - **కీత్ ఎల్లిసన్.**

"ఓటు అనేది ప్రతి పౌరుడి హక్కు. మన ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడే బాధ్యత మనదే" - **హిల్లరీ క్లింటన్.**

## విద్యార్థులకు టాబ్స్ పంపిణీ చేసిన కార్పొరేటర్ సునీత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక 82 అవార్డు గాంధీనగరం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 131 టాబ్స్ నుకార్పొరేటర్ మందపాటి సునీత పంపిణీ చేశారుఈ కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులుసూర్య కృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు. పలక సత్యనారాయణ, అల్లు త్రినాథ్, కొండూరు రవి ,అకుల సంతోష్, అల్లు మల్ల జయరామ్, మెలిపాక దుర్గా, ఉగ్గిన శ్రీనివాసరావు, బి.ఎస్.ఎన్.ఎల్ శర్మ, చవితిని నూకరాజు, చింతారాంజి ,బుద్ధ భాస్కరరావు, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు



**విజయనగరం:** అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాలుగా వినియోగించే భవనాల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపు, విద్యుత్ సదుపాయం, ఫర్నీచర్, సరైన నేమ్ బోర్డులు తదితర ఆరు అంశాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ఈ మేరకు జిల్లాలోని పలు మండలాల్లో ఆమె బుధవారం పర్యటించారు. పోలింగ్ కేంద్రాలను, అక్కడి వసతులను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న కులగణన సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని ఆరా తీశారు.

**రాజాంలో .....**

రాజాం మున్సిపాలిటీ పరిధిలోని వస్త్రపురి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 154,155 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. అక్కడి త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, ర్యాంపులు, విద్యుత్, ఫర్నీచర్ ఇతర సదుపాయాలను తనిఖీ చేశారు. అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించాలని, పాఠశాలకు సున్నం వేయించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉంచిన ఓటర్ల జాబితాను పరిశీలించారు.

రాజాం మండలం బొద్దాం గ్రామం ఎంపిపి స్కూల్‌లోని 182,183 పోలింగ్ కేంద్రాలు, జిల్లా పరిషత్ పాఠశాలలోని 184,185 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. వసతులపై ఆరా తీశారు.

గ్రామంలో నిర్వహిస్తున్న కులగణన సర్వేని తనిఖీ చేశారు. వలంటీర్లతో మాట్లాడి, సర్వే ప్రక్రియపై ఆరా తీశారు. వీలైనంత త్వరగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీనిపై ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో తనిఖీ చేశారు. కార్డుల పంపిణీ నెమ్మదిగా జరుగుతోందని అసంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా మొత్తంమీద సుమారు 5.2 లక్షల ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేయాల్సి ఉందని, ప్రస్తుతం జిల్లాకు 3.3 లక్షల కార్డులు వచ్చాయని, వీలైనంత త్వరగా వాటిని పంపిణీ చేయాలని ఆదేశించారు. అలాగే కార్డుల్లో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉందని, కొత్తవారిని కూడా జత చేయవచ్చునని సూచించారు. ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసేటప్పుడు, వాటితోపాటు ప్రభుత్వం ప్రచురించిన కరపత్రాలను కూడా లబ్దిదారులకు అందించాలని, ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని, బయోమెట్రిక్ తీసుకోవాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో రాజాం నియోజకవర్గ ఇఆర్ఓ సుధారాణి, ఆర్‌డిఓ బి.శాంతకుమారి, కులగణన జిల్లా నోడల్ ఆఫీసర్ కె.సందీప్ కుమార్, తాశిల్దార్ పి.రామకృష్ణరాజు, ఎంపిడిఓ శంకర్రావు, మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ నాగరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**చీపురుపల్లిలో.....**

చీపురుపల్లి పట్టణం శివరాం రోడ్డులోని నాల్గవ సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్న కులగణన, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని పరిశీలించారు. సర్వేలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ప్రతీ ఒక్కరి వివరాలను నమోదు చేసి వీలైనంత త్వరగా ప్రక్రియ పూర్తి చేయాలని, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు.

విజయరాంపురం ఎంపిపి పాఠశాలలోని 159 పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వసతులను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో ఆర్‌డిఓ బి.శాంతకుమారి, కులగణన జిల్లా నోడల్ ఆఫీసర్ కె.సందీప్ కుమార్, తాశిల్దార్ సురేష్, ఇన్‌ఛార్జి ఎంపిడిఓ జి.గిరిబాల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**గరివిడిలో పోలింగ్ కేంద్రం తనిఖీ**

గరివిడి మండలం కోడూరు ఎంపిపి పాఠశాలలో ఏర్పాటు చేసిన 116,117,118 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ నాగలక్ష్మి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లోని వసతులను పరిశీలించారు. బిఎల్‌ఓలతో మాట్లాడారు. ఓటు కోసం కొత్త దరఖాస్తులు వస్తే, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్నవారికి ఓటుహక్కు కల్పించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా అన్ని వసతులతో పోలింగ్ బూత్‌లను సిద్ధం చేయాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో చీపురుపల్లి ఆర్‌డిఓ బి.శాంతకుమారి, తాశిల్దార్ తాడ్డి గోవింద, ఇతర అధికారులు, సిబ్బంది, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన హాసిని వర్మ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నానికి చెందిన హాసిని గ్రూప్ అధినేత, వైఎస్ఆర్సీపీ నాయకుడు ఏ.వి. వర్మ రాజుతో సహా పలువురు నాయకులు, కార్యకర్తలు ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. విశాఖపట్నం దసపల్లా హోటల్ లో జరిగిన కార్యక్రమంలో పిసిసి అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల వీరందరికీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అభిమానులందరూ తిరిగి కాంగ్రెస్ పార్టీ లోనికి రావాలని ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదాతో సహా అనేక విషయాలను తాకట్టు పెట్టారని అన్నారు. పోలవరం నిర్మాణం, మద్యపాన నిషేధం లాంటి హామీలను గాలికి వదిలేశారని, కేంద్ర ప్రభుత్వంలోని భారతీయ జనతా పార్టీతో బయటకు కనపడని పొత్తును కొనసాగిస్తున్నారని విమర్శించారు. మహా నేత వై ఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలను నిలబెట్టడానికి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, దానికోసం కార్యకర్తలందరూ రానున్న రెండు నెలలు తనతో పాటు కష్టపడాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. హాసిని గ్రూప్ అధినేత ఏ. వి. వర్మ రాజుతో పాటు చీపురుపల్లి జనసేన నాయకుడు తుమ్మగంటి సూరి నాయుడు, పార్వతీపురం జనసేన నాయకుడు అక్కివరం మోహన రావు, ఎ. రామచంద్ర రాజు, ఎ వి ఆర్ రాజు, రెడ్డి మధుసూదన్, బార్ల కేశవ మూర్తి తదితరులు ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి జె. డి. శీలం, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు ఎన్. రఘువీరా రెడ్డి, సి డెబ్ల్యూ సి శాశ్వత ఆహ్వానితుడు గిడుగు రుద్రరాజు, కొప్పుల రాజు, రాకేష్ రెడ్డి, ఏ పి స్టేట్ ఫిషర్మెన్ కాంగ్రెస్ చైర్మన్ కదిరి జగన్నాథం, మాజీ రాష్ట్ర పి సి సి డాక్టర్స్ సెల్ కన్వీనర్ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డులలో మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే ప్రథమ కర్తవ్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు.

బుధవారం ఆమె 3వ జోన్ 26వ వార్డు పరిధిలోని శాంతిపురం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు ప్రాంతంలో జివిఎంసి సాధారణ పద్దు నుండి సుమారు రూ.29.70 లక్షల వ్యయంతో తారు రోడ్ల నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజుతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించడమే ప్రథమ కర్తవ్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని ఆకర్షణీయమైన నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. వార్డులోని ప్రజలకు రోడ్లు, కాలువలు, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, పార్కుల అభివృద్ధి లాంటి మౌలిక వసతులు, ఆరోగ్య సురక్ష సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అనునిత్యం అందించడం జరుగుతుందని తెలిపారు. 26వ వార్డులో పార్టీలకతీతంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ప్రస్తుతం సుమారు 30 లక్షల రూపాయలతో తారు రోడ్ల నిర్మించేందుకు శంకుస్థాపన చేయడం జరిగినదని తెలిపారు. అభివృద్ధితో పాటు ప్రతి పేదవానికి ఎన్నో సంక్షేమ పథకాలు జగనన్న ప్రభుత్వం అందిస్తుందని మేయర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికి ఉపకారం చేసేందుకే సియం జగన్ ఉన్నారు : డిప్యూటీ సిఎం

**మాడుగుల:** ప్రతి సామాన్యుడు సంఘంలో అసమానతలకు లోను కాకుండా జీవనం సాగించేందుకు ప్రతి గడపకు అవసరమైన సంక్షేమాన్ని అందిస్తున్నామని డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. రెండవ రోజు కోటపాడు, కె.ఎం.వల్లాపురం గ్రామలలో అయన పర్యటించారు. పలువురు ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు సమిష్టిగా మంత్రి వెంట గ్రామ పర్యటన చేసి గ్రామస్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సాంకేతిక కారణాల రీత్యా అగిన పథకాలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు మంత్రి సూచన చేశారు. పుట్టుకతో అనారోగ్య సమస్య తో ఉన్న బాలుడిని పరామర్శించి అర్థిక సహకారం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు వైయస్సార్ ఆసరా, డ్వాక్రా, పింఛను, చేయూత, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాల ద్వారా తమ కుటుంబానికి 5,78,267/- లక్షల రూపాయల లబ్ధి చేకురిందని మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో



మండల జెడ్పీటీసీ కీముడు రమణమ్మ, మాజీ ఎంపీపీ రామ ధర్మజా, మండల పార్టీ అధ్యక్షులు రాజారాం, మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు, గ్రామ సర్పంచులు కరణం రాము, కరణం రాము, మండల గ్రామస్థాయి నాయకులు, అధికారులు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యంత ఘనంగా అనకాపల్లి గవరపాలెం గైరమ్మ సారె ఊరేగింపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవం ఈనెల 27న అత్యంత ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా బుధవారం ఆలయం వద్ద శ్రీ గౌరీ పరమేశ్వరుల వార్షిక కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కల్యాణంలోకమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావునాయ్డు, సింధుజ దంపతులచే అతి ఘనంగా నిర్వహించారు.. వధూవరులుగా అలంకృతమైన గౌరీపరమేశ్వరుల కళ్యాణం విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించి అనంతరం ఆలయ పురోహితులు నేతేటీ సుబ్రమణ్యాశర్మ ఆధ్వర్యంలో కళ్యాణం జరిపించారు.

అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జరిగిన సారె ఊరేగింపును అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు ప్రారంభించారు. తీన్మార్,బ్యాండ్, సన్నాయిమేళం,తాడుపెద్దు సేవ వంటి మేళతాళాల నేపథ్యంలో..డిజే దరువుల సందడి లో వేలాది మంది యువకులు, సుమారు వెయ్యి మంది ముత్తయిదువులు బూరెలు, అరిసెలు, గవ్వలు, సున్నిపాకులు, పూతరేకులు, జంతికలు, మురుకులు,పాలముంజెలు వంటి తిను బండరాలతో పాటు పసుపుకుంకుమలు, విబూదిలింగం, చీరలు, కాయగూరలు, వాహనములు,ఇంటి ఫర్నిచర్ లను కూడా సతకంపట్టు నుండి సంతబయల, చింతావారి వీధి, మెయినురోడ్డు, పార్కు జంక్షన్ మీదుగా పురవీధుల గుండా ఊరేగించి అనంతరం ఊరేగింపును పట్టణ సీఐ జి శంకర్రావు ప్రారంభించారు అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించారు. అంగరంగ వైభోగంగా జరిగిన ఊరేగింపు జరిగింది.ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల మహాలక్ష్మి నాయుడు,ఆలయ ప్రతినిధులు కొణతాల బాబురావు, శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ,పి.వి.రమణ,కొణతాల ప్రసాద్,దాడి కృష్ణ, పెంటకోట జగది,సూరిశెట్టి నర్సింగరావు,బుద్ధ భూలోకనాయుడు, కొణతాల కృష్ణంరాజు,కాండ్రేగుల శ్రీను, కెయం నాయుడు,పాలిమేర శ్రీను, పెంటకోట సన్యాశినాయ్డు,గండేపల్లి మురళీ,దొడ్డి భోగేషు,బుద్ధ సంతోష్,పెంటకోట సత్యనారాయణ, లక్ష్మీనారాయణ,మళ్ళ రాజు,కొణతాల లోకేష్, పాలమరశెట్టి సూర్య,దొడ్డి జీవన్ తదితరులు పాల్గొన్నారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676